


# విజయభాను

45వ వార్షికోత్సవం
విజయభాను

విశాఖపట్నం, శుక్రవారం 01-04-2022 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 163 పేజీలు : 08 వెల : 1 రూపాయి

## సమగ్ర భూసర్వేతో దేశానికే

# ఏపీ ఒక దిక్సూచి కావాలి

- భూ సమస్యల పరిష్కారానికి మొబైల్ ట్రిబ్యునళ్లు
- ఎక్కడైనా లంచాలు తీసుకుంటే ఖచ్చితంగా కఠిన చర్యలు
- న్యాయశాఖను కూడా ఈ ప్రక్రియలో భాగస్వామిగా చేయాలి
- ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి





తాడేపల్లి : లంచాలకు, అవినీతికి తావులేకుండా సమగ్ర భూ సర్వే జరగాలని, ఈ విషయంలో దేశానికే రాష్ట్రం దిక్సూచిగా నిలవాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆకాంక్షించారు. వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు & భూ రక్ష పథకంపై గురువారం క్యాంప్ కార్యాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష సందర్భంగా.. సమగ్ర సర్వేకు సంబంధించిన వివరాలను సీఎం జగన్‌కు అధికారులు అందించారు. అంతే కాదు సమగ్ర భూసర్వే కోసం అత్యాధునిక టెక్నాలజీతో రూపొందించిన డ్రోన్‌లను సీఎం జగన్ పరిశీలించారు. ఏప్రిల్ 5వ తేదీకల్లా భూ సర్వేకోసం 41 అత్యాధునిక డ్రోన్లు సర్వే పనుల్లో నిమగ్నమవుతాయని, వేగవంతంగా పనులు చేయడానికి మరో 20 డ్రోన్లను కూడా కొనుగోలు తరువాయి 2లో..

## లేబర్ కోడ్స్‌పై పలు రాష్ట్రాలు నోటిఫికేషన్

న్యూఢిల్లీ (విజయభాను న్యూస్) : పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించిన నాలుగు లేబర్ కోడ్స్‌పై ఇప్పటికే అనేక రాష్ట్రాలు నియమ, నిబంధనలను నోటిఫై చేసినట్లు కార్మిక, ఉపాధి శాఖ సహాయ మంత్రి రామేశ్వర్ తెలి వెల్లడించారు. రాజ్యసభలో విజయసాయి రెడ్డి ప్రశ్నకు ఆయన జవాబిస్తూ ఈ విషయం తెలిపారు. కోడ్ ఆన్ వేజెస్ 2019కి సంబంధించి కేంద్రాపాలిత ప్రాంతాలతోపాటు 28 రాష్ట్రాలు నియమ నిబంధనలను నోటిఫై చేశాయి. ఇండస్ట్రియల్ రిలేషన్స్ కోడ్‌కు సంబంధించి 23 రాష్ట్రాలు, సోషల్ సెక్యూరిటీ కోడ్‌కు సంబంధించి 22 రాష్ట్రాలు, వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం కోడ్‌కు సంబంధించి 18 రాష్ట్రాలు ఇప్పటి వరకు నియమ నిబంధనలను నోటిఫై చేసినట్లు మంత్రి చెప్పారు.

లేబర్ కోడ్స్‌పై ఆయా రాష్ట్రాలు రూల్స్‌ను నోటిఫై చేసేందుకు గడువు విధించే అంశం కేంద్ర ప్రభుత్వం పరిశీనలో ఉందా అన్న మరో ప్రశ్నకు మంత్రి సమాధానం ఇస్తూ కార్మిక శాఖ అనేది రాజ్యాంగంలోని ఉమ్మడి జాబితాలో అంశం. కార్మికులకు సంబంధించి నియమ నిబంధనలు రూపొందించే అధికారం కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంది. అందువలన కేంద్రం లేబర్ కోడ్స్‌పై చట్టం చేసిన తర్వాత వాటికి సంబంధించిన నియమ నిబంధనలను రూపొందించేందుకు ఆయా రాష్ట్రాలు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. దీనిపై కేంద్రం రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలతో తరచుగా సమావేశాలు నిర్వహిస్తోందని చెప్పారు.

## ఏపీలో 8 మంది ఐఏఎస్‌లకు జైలుశిక్ష..




అమరావతి: కోర్టు ధిక్కరణ కేసులో ఏపీలో 8 మంది ఐఏఎస్‌లకు హైకోర్టు జైలుశిక్ష, జరిమానా విధించింది. అధికారులకు రెండు వారాల పాటు శిక్ష విధిస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ ఐఏఎస్ అధికారుల్లో విజయ్ కుమార్, శ్యామలరావు, జి.కె.ద్వివేది, బుడితి రాజశేఖర్, శ్రీలక్ష్మి, గిరిజా శంకర్, చినవీరభద్రుడు, ఎం.ఎం.నాయక్‌లు ఉన్నారు. దీంతో ఎనిమిది మంది అధికారులు హైకోర్టును క్షమాపణలు కోరారు. స్పందించిన ఉన్నత న్యాయస్థానం జైలు శిక్ష తప్పించి సేవా కార్యక్రమాలకు ఆదేశించింది. సంక్షేమ హాస్టళ్లలో నెలలో ఒక రోజు వెళ్లి సేవ చేయాలని స్పష్టం చేసింది. ఏడాది పాటు హాస్టళ్లలో సేవా కార్యక్రమం చేపట్టాలని తెలిపింది. విద్యార్థుల తరువాయి 2లో..

## ఆలయాల్లో దందాలపై ఏపీ సర్కార్ కొరడా

విజయవాడ: ఆలయాల్లో టికెట్లు, ప్రసాదాలపై అధిక ధరలతో భక్తులను దోచుకుంటున్న దందాలకు సంబంధించి పలు ఘటనలు వెలుగులోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో ఏపీ సర్కార్ సర్కార్ సీరియస్ అయ్యింది. అధిక ధరలకు కళ్లెం వేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. టీటీడీలో అనుసరిస్తున్న పద్ధతులే ఇకపై అన్ని ఆలయాల్లోనూ పాటించాలని అధికారులకు ప్రభుత్వం స్పష్టం చేసింది. అంతేకాదు.. అన్ని ఆలయాల్లో విజిలెన్స్ తరహా స్క్వాడ్‌లు ఏర్పాటు చేయడంతో పాటు వీలైనంత మేర ఎలక్ట్రానిక్ డిస్పెన్సరీలు ఏర్పాటు చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది.




## నిరుద్యోగులకు ముందుగా ఉగాది కానుక



### వివిధ కేటగిరీలలో 113 మందికి నియామకాలు

### పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు

విశాఖపట్నం విశాఖపట్నం (విజయభాను న్యూస్) : జిల్లాలో వివిధ కేటగిరీల క్రింద 113 పోస్టులను భర్తీ చేస్తూ గురువారం ఉద్యోగార్థులకు ఉగాది కానుకగా నియామక పత్రాలను అందించడం జరిగిందని పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో ఆయన వివిధ కేటగిరీలలో నియామక ఉత్తర్వులను అభ్యర్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇంతకుముందు సచివాలయ ఉద్యోగాలను భర్తీ తరువాయి 2లో..

### చెత్త పన్ను, పెంచిన ఆస్తిపన్ను రద్దు చేయకుంటే

# ఏప్రిల్ 11 న జివిఎంసి ముట్టడి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ప్రజలు తిరస్కరించిన ఆస్తిపన్నును వెంటనే రద్దుచేయాలి. భూమి G నిర్మాణ విలువ ఆస్తి పన్ను విధానం, అక్రమ పెనాల్టీలు రద్దుచేయాలి. మేయరు గారు జివిఎంసి కౌన్సిల్ వెంటనే ఏర్పాటుచేసి ఈ మేరకు రద్దు ప్రకటించాలి. లేని పక్షంలో ప్రజలను సమీకరించి ఏప్రిల్ 11న జివిఎంసి ప్రధాన కార్యాలయాన్ని ముట్టడిస్తామని జివిఎంసి పాలకవర్గాన్ని సిపిఎం పార్టీ గ్రేటర్ విశాఖ నగర కమిటి హెచ్చరిస్తున్నది. ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం ప్రజల నుండి చెత్తపన్ను వసూలుకు పూనుకుంది. ప్రజలు దీనిని తిరస్కరించారు. 4 నెలలుగా ప్రభుత్వం, కార్పోరేషన్ ఉన్నతాధికారులు, జివిఎంసి, సచివాలయ ఉద్యోగులను, వాలంటీర్ల ద్వారా ప్రజలపై అనేక బెదిరింపులుకు పాల్పడ్డారు. ఫించన్ల నుండి కోతలు విధించారు. చివరకు జివిఎంసి సచివాలయ సిబ్బందికి చెత్తపన్ను వసూలు చేయక పోతే మీ జీతాల నుండి కోతలు విధిస్తామని సర్క్యులర్లు, మెమోలు జారీ చేసారు. అయినా నేటికి దాదాపు 90% ప్రజలు చెత్త పన్ను చెల్లించలేదు. ఆస్తిపన్ను చెల్లించలేదు. ఆస్తిపన్ను చెల్లిస్తున్నాం, దీనిలోనే చెత్త పన్ను ఉన్నందున ఎన్నడూ లేని విధంగా అదనంగా ఎందుకు పన్ను చెల్లించాలని ప్రజలు తిరస్కరిస్తున్నారు. అయినా ప్రభుత్వం, జివిఎంసి ఉన్నతాధికారులు తమ ప్రయత్నాలు ఆపలేదు. బెదిరింపులతో పాటు ప్రజలను లొంగదీసుకోడానికి ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. మరోవైపు ఆస్తి విలువ ఆధారిత ఆస్తి పన్ను నూతన విధనంగా నోటీసులు జారీ చేస్తున్నారు. యుసి పెనాల్టీలు పేరుతో భారాలు వేస్తున్నారు. నూతన విధానం వల్ల భారీ ఎత్తున ఆస్తి పన్నులు పెరిగి, ప్రజలు తిరగబడతారు కాబట్టి సం? నికి 15 శాతం మాత్రమే పెంచుతున్నామని ప్రజలను నమ్మించజూస్తున్నారు.

1994 కు ముందు నిర్మించిన భవనాలకు ప్లాను లేకపోయినా పెనాల్టీలు విధించకూడదు. 1994-2008 మధ్య నిర్మించిన భవనాలకు ప్లాను లేకపోతే 10 శాతం పెనాల్టీలు వేయాలి. 2008-2013 మధ్య నిర్మించిన భవనాలకు ప్లాను లేకపోయినా, ఉల్లంఘన జరిగినా 25 శాతం మాత్రమే పెనాల్టీ వేయాలని చట్టం నిర్ధేశించింది. వీటన్నింటిని జివిఎంసి పాలకవర్గం ఉల్లంఘించింది. 375 చ? అడుగుల విస్తీర్ణంలో వున్న ఇల్లకు సంవత్సరానికి 50 రూ? పన్ను మాత్రమే వసూలు చేస్తామన్నారు. దీన్ని అమలు చేయడం లేదు. భవన నిర్మాణ వయస్సు తగ్గించి నోటీసులు ఇస్తున్నారు. చట్టాలను ఉల్లంఘించడం ప్రజల మూల్గులను పీల్చేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం పన్నులు వసూలు చేయడం వెంటనే ఆపాలి. ప్రజలపైన, సిబ్బందిపైన బెదిరింపులు ఆపి చెత్తపన్ను, పెంచిన ఆస్తిపన్ను వెంటనే రద్దు చేయాలి.

లేనిపక్షంలో ప్రజలను సమీకరించి ఏప్రిల్ 11న జివిఎంసి ప్రధాన కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నాం. ప్రభుత్వం వేసిన భారాలను తిరస్కరిస్తున్న ప్రజలను అభినందిస్తున్నాం. పన్నులు రద్దు చేయకపోతే ఏప్రిల్ 11న ఛలో జివిఎంసి కార్యక్రమానికి తరలి రావాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

## కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిస్కారానికి కృషి



ములగాడ : (విజయభాను న్యూస్) : కరోమాండల్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిస్కారానికి అన్నివిధాలుగా కృషి చేస్తున్నామని విశాఖపట్టణం కాంట్రాక్టు లేబర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వి. సత్యన్నారాయణ తెలిపారు. గురువారం సంస్థ ప్రధాన ద్వారం వద్ద జరిగిన కార్మికులు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కరోమాండల్ కాంట్రాక్ట్ కార్మికునికి మినిమమ్ వేజ్ జీతాలు కాంట్రాక్టర్స్ ఇచ్చేందుకు అనుమతించారని తెలిపారు. ముప్పై రోజులనుంచి కోరమండల్ కాంట్రాక్టర్లతో కోరమండల్ కాంట్రాక్ట్ కార్మిక నాయకులు చర్చలు జరపడం జరిగిందని, నేటితో చర్చిల ముగిసాయని అన్నారు. ఈ చర్చలలో ప్రతి కాంట్రాక్ట్ కార్మికునికి మినిమమ్ వేజ్ జీతాలు ఇస్తామని సర్వీసును బట్టి ప్రమోషన్లు ఇస్తామని కాంట్రాక్టర్లు చెప్పడం జరిగిందని తెలిపారు. కాంట్రాక్ట్ కార్మికులు దానికి అంగీకారం తెలపడంతో చర్చలు ముగిసాయని అన్నారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు కసిరెడ్డి సత్యన్నారాయణ, ప్రకాశ్, శేఖర్, సీపీఐ నాయకులు గుడాల రాంబాబు, నూనెల సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## అధికారులకు పట్టుబడిన గంజాయి



వి మాడుగుల విజయ భానువిలేఖరి మండలంలోని తాటిపర్తి పంచాయతీ గరిక బందా చెక్పోస్ట్ వద్ద బుధవారం ఎన్ఫోర్స్మెంట్ అధికారులు 197 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఏజెన్సీ ప్రాంతమైన పెదబయలు నుండి దిగువ ప్రాంతాలకు రవాణా చేస్తున్న ఈ గంజాయితో పాటు ఐదుగురు ముద్దాయిలను, ఒక ఆటో, 4 బైకులు, 5 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. ఈ దాడుల్లో పట్టుబడిన గంజాయి, వాహనాలు విలువ సుమారు 10 లక్షల రూపాయలు ఉంటుందని ఎన్ఫోర్స్మెంట్ సి ఐ, ఎస్ సింహాద్రి తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

# సమగ్ర భూసర్వేతో దేశానికే ఏపీ ఒక దిక్సూచి కావాలి



చేస్తున్నామని అధికారులు ఈ సందర్భంగా సీఎంకు వివరించారు. ఆపై సీఎం జగన్ అధికారులతో.. వెబ్ల్యాండ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, అవినీతి.. లంచాలకు తావులేకుండా అత్యంత పారదర్శక పద్ధతుల్లో ఇది జరగాలని సీఎం వైఎస్ జగన్.. అధికారులకు సూచించారు. అనుసరించాల్సిన విధానాలు, ఎస్ఓపీలను తయారు చేయాలని, రికార్డులను ఎవ్వరూ మార్చలేని విధంగా, ట్యాంపర్ చేయలేని విధంగా రూపొందించాలని ఆదేశించారు. కేవలం ఎలక్ట్రానిక్ పద్ధతుల్లోనే కాకుండా, ఫిజికల్ రికార్డులు కూడా తయారుచేయాలని, ఆ ఫిజికల్ డాక్యుమెంట్ కూడా ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని అధికారులతో చెప్పారు. సబ్ డివిజన్కోసం దరఖాస్తు పెట్టిన వెంటనే సర్వే జరిగేలా చూడాలన్న సీఎం జగన్.. అంతిమంగా సచివాలయాల స్థాయిలో రిజిస్ట్రేషన్లు జరగాలని స్పష్టం చేశారు.

ఎక్కడైనా లంచాలు తీసుకుంటే కచ్చితంగా కఠిన చర్యలు తీసుకోవాల్సిందే. భూ సమస్యల పరిష్కారానికి మొబైల్ ట్రిబ్యునల్స్ ఏర్పాటు చేయాలి. తద్వారా స్థానికంగా ఉన్న సమస్యలు ఎక్కడికక్కడే పరిష్కారం అవుతాయి. భూ యజమానులకు క్లియర్ టైటిల్స్ ఇచ్చేనాటికి.. దాదాపుగా వివాదాలు లేకుండా చూడాలి. న్యాయశాఖను కూడా ఈ ప్రక్రియలో భాగస్వామిగా చేయాలి. సమగ్రంగా ఓ రోడ్మ్యాప్ను కూడా తయారు చేయాలి. భూ సర్వే, రికార్డులు తదితర అంశాల్లో దేశానికి ఒక దిక్సూచిగా ఏపీ నిలవాలని సీఎం జగన్ ఆకాంక్ష. అందుకే సీనియర్ అధికారులను, సీనియర్ మంత్రులను ఇందులో భాగస్వాములుగా చేసినట్లు సీఎం జగన్ పేర్కొన్నారు. ఇక మొత్తంగా భూ సర్వే కోసం 154 డ్రోన్లను వినియోగిస్తామన్న అధికారులు.. ఇప్పటివరకూ 1,441 గ్రామాల్లో డ్రోన్ సర్వే పూర్తి చేసినట్లు సీఎం జగన్కు వివరించారు. వర్షాకాలం వచ్చేలోగా వీలైనంత మేర డ్రోన్ సర్వే నిర్వహించడానికి ఏర్పాటు చేసుకున్నామన్న అధికారులు.. రెవెన్యూ విలేజ్ చొప్పున సర్వే చేసుకుంటూ ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. సర్వే ఫలితాలు పూర్తిగా అందేలా అదేసమయంలో రికార్డుల స్వచ్ఛీకరణ. వెబ్ ల్యాండ్ అప్డేషన్, గ్రామ ల్యాండ్ రిజిస్టర్ అప్డేషన్, గ్రామ ఖాతా రిజిస్టర్, దీంతోపాటు జగనన్న భూ హక్కు పత్రం అందజేత. గ్రామ సచివాలయాల వారీగా.. భూ వివరాలను అప్డేషన్ చేయనున్న అధికారులు. తద్వారా.. గతంలో వెబ్ల్యాండ్ సందర్భంగా తలెత్తిన సమస్యలకు పరిష్కారం. 5,200 గ్రామాల్లో 2023 జులై నెలాఖరుకు, 5,700 గ్రామాల్లో 2023 ఆగస్టు నెలాఖరు కల్లా, సెప్టెంబరు నెలాఖరు నాటికి 6,460 గ్రామాల్లో సర్వే పూర్తిచేసి క్లియర్ టైటిల్స్ ఇచ్చేలా కార్యాచరణ పూర్తి. ఓఆర్ఐ (ఆర్థోరెక్టిఫైడ్ రాడార్ ఇమేజెస్) చిత్రాల ప్రక్రియ మొదటి విడత గ్రామాల్లో ఈ ఏడాది నవంబర్ నెలాఖరు నాటికి, రెండో విడత గ్రామాల్లో డిసెంబర్ నెలాఖరు నాటికి, మూడోవిడత గ్రామాల్లో జనవరి నెలాఖరు నాటికి పూర్తవుతాయని చెప్పిన అధికారులు.

ఈ సమీక్షా సమావేశానికి ఉపముఖ్యమంత్రి(రెవెన్యూశాఖ) ధర్మాన కృష్ణదాస్, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పురపాలక పట్టణాభివృద్ధిశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ,ముఖ్యమంత్రి ముఖ్య సలహాదారు అజేయ కల్లాం, సీఎస్ డాక్టర్ సమీర్ శర్మ, సీసీఎల్ఏ స్పెషల్ సీఎస్ జి సాయి ప్రసాద్, రెవెన్యూశాఖ స్పెషల్ సీఎస్ రజత్ భార్గవ, రెవెన్యూశాఖ కమిషనర్ సిద్దార్ధ జైన్.. ఇతర అధికారులు హాజరయ్యారు.

## ఏపీలో 8 మంది ఐఏఎస్లకు జైలుశిక్ష..

మధ్యాహ్నం, రాత్రి భోజన ఖర్చులు.. ఒక రోజు కోర్టు ఖర్చులు భరించాలని ఆదేశించింది. ప్రభుత్వ పాఠశాలల్లో గ్రామ, వార్డు సచివాలయాల తొలగింపునకు గతంలో హైకోర్టు ఆదేశించింది. ఉత్తర్వులు పట్టించుకోకపోవడంపై ఉన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. 2020లో ఇచ్చిన ఆదేశాలు ఏడాది పాటు పట్టించుకోలేదని మండిపడింది. ఈ క్రమంలో అధికారుల వైఖరిని హైకోర్టు కోర్టు ధిక్కరణగా భావించింది. ఉద్దేశపూర్వకంగా కోర్టు ఉత్తర్వుల అమలు నిర్లక్ష్యం చేశారని ఆగ్రహించింది.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన నగర మేయర్



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. గురువారం ఆమె జోన్-6 పరిధిలో 87, 88వ వార్డులలో సుమారు రూ.90.00 లక్షల రూపాయల అంచనా వ్యయంతో పలు అభివృద్ధి పనులకు గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, ఆయా వార్డుల కార్పొరేటర్లు బొండా జగన్నాథం, మొల్లి ముత్యాల నాయుడుతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ 87వ వార్డులో రూ.11.58 లక్షల వ్యయంతో అప్పికొండ ప్రాంతంలో కాపు వీధి, ఎన్టీఆర్ నగర్ లో కాలువల నిర్మాణానికి, రూ.5.00 లక్షలతో ఓపెన్ జిమ్ ఏర్పాటు, 88వ వార్డులో రూ.19.90 లక్షల వ్యయంతో దువ్వాడ సెక్టర్-1 మూర్తి నగర్ లో కాలువలు, కల్వర్టులు నిర్మాణానికి, రూ.15.00లక్షల వ్యయంతో దువ్వాడ సెక్టర్-1లో రోడ్లు, కాలువలు నిర్మాణానికి, రూ.12.00 లక్షల వ్యయంతో సంజీవయ్య నగర్, జెఎన్ఎన్ యుఆర్ఎం కోలనీ రోడ్ల నిర్మాణానికి, రూ.19.90 లక్షల వ్యయంతో అయ్యప్ప నగర్ లో రోడ్లు కాలువలు నిర్మాణానికి, రూ.19.00 లక్షల వ్యయంతో సంపత్ వినాయక నగర్ లో రోడ్లు, కల్వర్టులు నిర్మాణానికి నేడు శంకుస్థాపన చేయడం జరిగిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి విశాఖ నగరాన్ని పార్టీలకతీతంగా అభివృద్ధి పదంలో నడిపిస్తున్నారని, జివిఎంసి కూడా వార్డు అభివృద్ధికి ప్రత్యేకమైన నిధులు కేటాయించి అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ పార్టీలకతీతంగా నగరాన్ని అభివృద్ధి చేయడం జరుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అభివృద్ధితో పాటు నవరత్నాల్లో ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను నేరుగా సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ శ్రీధర్, జివిఎంసి ఇంజినీరులు, సిబ్బంది, వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఛార్జీలపై వామపక్షాల ఆగ్రహం




-విజయనగరర్ : పెంచిన విద్యుత్ చార్జీలు ఉపసంహరించాలని డిమాండ్ చేస్తూ వామపక్షాల ఆధ్వర్యంలో విజయనగరంలో గురువారం నిరసన ప్రదర్శన, రాస్తారోకో నిర్వహించారు. ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి ప్రంబమైన ప్రదర్శన మయూర జంక్షన్ మీదుగా తిరిగి ఆర్టీసీ కాంప్లెక్స్ చేరుకుంది . అనంతరం అక్కడ రాస్తారోకో చేశారు. మడమ తిప్పిన సీఎం.. మాట తప్పిన సీఎం, పెరిగిన ధరలకు హద్దే లేదా ఏలే వాడికి సిగ్గే లేదా అంటూ నినాదాలు చేశారు. టాటా రోకోతో భారీగా ట్రాఫిక్ స్తంభించిపోయింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ, సిపిఐ జిల్లా నాయకులు బి.అశోక్, సిపిఐ నాయకులు పి.మల్లిక్ మాట్లాడారు. ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి బారాలు వేసి పేదల జీవితాల్లో చీకట్లు నింపుతున్నారని విమర్శించారు. రాబోయే రోజుల్లో ప్రజలు ఫ్యాన్ రెక్కలు విరవడం కాయమని అన్నారు. ఛార్జీలు తగ్గించకుంటే పోతే టిడిపికి పట్టిన గతే వైసీపీకి పడుతుందని హెచ్చరించారు. నిరసన సందర్భంగా పోలీసులు భారీగా మోహరించారు .ఈ కార్యక్రమంలో వామపక్ష నాయకుల, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు ముందుగా ఉగాది కానుక



చేస్తూ పెద్ద సంఖ్యలో నియామకాలు జరిపారని గుర్తుచేశారు. వివిధ కారణాల మూలంగా భర్తీ చేయకుండా ఉన్న 113 ఉద్యోగాల నియామకం చేశామన్నారు. అర్హులందరికీ పారదర్శకంగా నియామకాలు జరిగాాని, రాష్ట్రంలో మన జిల్లా లోనే ముందుగా ఈ ప్రక్రియ అమలు చేశామన్నారు. జిల్లా కలెక్టర్ డా.ఏ మల్లికార్జున మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల కేటగిరీలో 33, కారుణ్య నియామకాలు 34, రెవిన్యూ శాఖలో కారుణ్య నియామకాలు 8, స్పోర్ట్స్ కోటాలో వీఆర్వో గ్రేడ్-2 లో 3 పోస్టులు, 2019-20, 2020-21 సం.లకు సంబంధించి ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులు 13, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ బాధితులకు 11, వీఆర్ఏ నుండి ఆఫీస్ సబార్డినేట్ గా 10 మందికి పదోన్నతులు, జమేదార్ గా ఒకరికి ప్రమోషన్ కల్పించినట్లు వివరించారు. తర్వాత మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.వో శ్రీనివాస మూర్తి డిఆర్డిఎ పిడి విశ్వేశ్వరరావు సాంఘిక సంక్షేమ శాఖ జేడీ రమణ మూర్తి విభిన్న ప్రతిభావంతుల శాఖ ఎ.డి. జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం



కొయ్యూరు (విజయభాను న్యూస్) : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు స్ఫూర్తితో 40 వసంతాల సందర్భంగా రానున్న ఎన్నికల్లో యువతకు 40 శాతం సీట్లు కేటాయించడంపై హర్షం వ్యక్తం చేస్తూ కొయ్యూరులో తెలుగు యువత ఆధ్వర్యంలో రేవళ్ళు సర్పంచ్ జనుమూరి. వెంకటలక్ష్మి అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకులు చంద్రబాబు నాయుడు చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతను రాజకీయాల్లో ప్రోత్సహించడం వలన యువత చురుకుతనం ఉత్సాహం, మన పార్టీ అవసరమని గుర్తించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. మన పార్టీకి యువత స్పీడు, అధినాయకుల అనుభవం వెరసి మనకు అధికారం ఖాయమని, తెలుగుదేశం పార్టీకి పూర్వపు వైభవం వస్తుందన్నారు. ఈ నిర్ణయం యువతకు నూతన ఉత్సాహాన్ని నింపిందని, రాష్ట్ర అభివృద్ధికి, ప్రజల భవిష్యత్‌కు బాటలు వేస్తోందన్నారు. ఈ సారి పాడేరు అసెంబ్లీ నియోజకవర్గానికి యువతకు అవకాశం కల్పించాలని, యువతగా మేము గెలిపించి చంద్రబాబునాయుడుకి కానుకగా ఇస్తామని తెలిపారు. చట్టసభల్లో యువత ప్రజల బాని, వాణి వినిపించేందుకు అవకాశం కల్పించిన లోకేష్ బాబుకి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో రాజేంద్రపాలెం సర్పంచ్ పీటా సింహాచలం, మొట్టడం అశోక్, బషీర్ ఖాన్, కొట్టేడి.బాసి, మొట్టడం నాగార్జున, ఉబ్బల రాజేష్, దుమంతి కిరణ్, గడుతూరి వెంకట్రావు, అనిశెట్టి నాగేశ్వరరావు, అనిశెట్టి నాని, వజ్రపు ప్రసాద్, సురబోయిన పవన్ కుమార్, అల్లారపు ప్రకాష్, అడపా వినోద్, లోతా వెంకట్రావు, పొత్తూరు భీమరాజు, ఆగురు కృష్ణ, కస్తూరి రమేష్, నరకుల. శివ, కొట్టేడి చిరంజీవి, కించే లోవరాజు, దొండపందిరి పోతురాజు, సూరెడ్డి రాజ్ కుమార్, అరిగెడ్ల. రమణ, నర కుల ధనుస్సు, సప్పగడ్డ చినబాబు, వజ్రపు సత్తిబాబు, గుండ్రెడ్డి నవీన్, వాసా సురేష్, మొట్టడం. రాజశేఖర్, మాకాడ భూరుగులయ్య, మొఖుట్టడం అబ్బాయిదొర తదితరులు పాల్గన్నారు. తదనంతరం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముప్పిడి సూరిబాబును యువత ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది.

# పెంచిన విద్యుత్ ఛార్జీలకు సీపీఎం నిరసన

సబ్బవరం(విజయభాను న్యూస్) : ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచడంతో పేదప్రజల నడ్డి విరగ్గొట్టినట్లయిందని సిపిఎం మండల కార్యదర్శి ఉప్పాడ సత్యవతి అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యావసర వస్తువుల ధరలతో పాటు విద్యుత్ చార్జీలు, డీజిల్, పెట్రోలు, గ్యాస్ ధరలు పెంచడం వలన సాధారణ ప్రజల జీవనోపాధిపై భారం పడిందన్నారు. వెంటనే పెంచిన ధరలను తగ్గించాలని లేకుంటే పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు మొల్లేటి గౌరీశ్వర రావు, ఎస్ గౌరీ, ప్రసన్న, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




నిరసన తెలుపుతున్న సీపీఎం నేతలు

# పెంచిన విద్యుత్ ఛార్జీలనుఏపీ ప్రభుత్వం వెంటనే తగ్గించాలి

## మండల టీడీపీ అధ్యక్షులు వియ్యాపు డిమాండ్



పరవాడ(విజయభాను న్యూస్) : పెంచిన విద్యుత్ చార్జిలును సర్కార్ ప్రభుత్వం వెంటనే తగ్గించాలానీ పరవాడ మండల టిడిపి అద్యక్షులు వియ్యాపు చిన్నా డిమాండ్ చేసారు. జగన్ రెడ్డి వచ్చి ఆంధ్రప్రదేశ్ ప్రజలకి ఇంత కరెంట్ షాక్ ఇస్తాడు అనిప్రజలు కలలో కూడా ఊహించలేదు అన్నారు.జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తరువాత ఆంధ్ర ప్రదేశ్ పేద ప్రజల పై వేల కోట్ల రూపాయల విద్యుత్ భారం మోపబోతుంది అన్నారు. పేద మధ్యతరగతి కుటుంబాలు ఈ ప్రభుత్వంలో బతకడానికి చాలా కష్టంగా ఉన్నారు అన్నారు. ఇప్పటి కే నిత్య అవసర సరుకులు ధరలు పెంచి ప్రజలు పై భారం వేశారు.ఏపీ లో సామాన్యులపై జగన్ రెడ్డి ప్రభుత్వం మరో పిడుగు వేసిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో భారీగా విద్యుత్ చార్జీలు పెరిగాయి పెరిగిన విద్యుత్ ను బుధవారం ఏపీ ఆర్ సి ఛైర్మన్ విడుదల చేశారు ,ఈ ప్రకారం 30 యూనిట్లు వారికి యూనిట్ కు 45 పైసలు పెంచారు. 31 నుంచి 75 యూనిట్లు వారికి యూనిట్ కి 95 పైసలు పెంచారు. అలాగే 126 నుంచి 225 యూనిట్ లు వారికి యూనిట్ కి 1.57 పెంచారు. అలాగే 226 నుండి 400 యూనిట్స్ వారికి యూనిట్ కి 1.16 పైసలు పెంచారు.400 యూనిట్స్ పై వారికి యూనిట్ కు.55 పైసలు పెంచుతూ నిర్ణయం తీసుకోవడం చాలా దారుణం అన్నారు. కేటగిరిలను రద్దు చేసి 6 స్లాబ్ లను తీసుకు రావడం సిగ్గు చేటు కు అని తెలియ చేస్తున్నాను అన్నారు.. ఈ ఆంధ్ర రాష్ట్రం లో పేద ప్రజలు బ్రతకడం చాలా కష్టంగా ఉంది అన్నారు. ఈ ప్రభుత్వం పేద ప్రజలు రక్తాన్ని పీల్చుకు త్రాగి అన్యాయంగా దోచుకుంటున్నారు అన్నారు. జగన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బాదుడే బాదుడు అన్న ముఖ్య మంత్రి ఇప్పుడు ఎక్కడ నిద్ర పోతున్నాడు అని అన్నారు. ప్రజలును ఎందుకు ఇంత మోసం చేస్తున్నారు తెలియదు అని ఎద్దేవా చేసారు.త్వరలోనే ఈ మూర?త్వ ముఖ్యమంత్రి కి ప్రజలు అందరూ బుద్ధి చెప్తారు అని పెంచిన విద్యుత్ చార్జిలును వెంటనే తగ్గించాలానీ ఈ సందర్భంగా వియ్యాపు డిమాండ్ చేశారు.

# విలేకరులకు ఐదు లక్షల వ్యక్తిగత ప్రమాద బీమా

## - జాప్ సేవలను ప్రశంసించిన నర్సీపట్నం ఏ ఎస్ పి మణికంఠ చందోలు

## - స్టిక్కర్లు రిలీజ్ చేస్తూ అతికించిన ఏ ఎస్ పి, జాప్ రాష్ట్ర నాయకులు



నర్సీపట్నం (విజయభాను న్యూస్) : జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ తమ సంఘంలో ఉన్న ప్రతి జర్నలిస్టుకీ ఐదు లక్షల రూపాయలు విలువచేసే వ్యక్తిగత ప్రమాద బీమా పాలసీ అందించడం ఆనందదాయకంగా ఉందని నర్సీపట్నం ఏఎస్పీ మణికంట చందోలు అన్నారు. బుధవారం సాయంత్రం జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) మోటారు వాహనాలపై అతికించే స్టిక్కర్లను రిలీజ్ చేస్తూ ద్విచక్ర వాహనాలకు అతికించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోసూరి రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి యలమంచిలి వేణు సంఘాన్ని గూర్చి ఏఎస్పీకి వివరిస్తూ నర్సీపట్నంలో అత్యధిక సభ్యత్వం కలిగిన విలేకర్ల సంఘంగా ఉంటూ వారి సంక్షేమం గురించి పనిచేస్తున్న సంఘంగా తమకు గుర్తింపు లభించిందని ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా మాకవరపాలెం మండలం నుండి వచ్చిన జాప్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కోటిబాబు(ఈనాడు) తదితరులు ఏఎస్పీని దుశ్శాలువాతో సన్మానించి మెమెుంటోను అందజేశారు.కార్యక్రమంలో....ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు వర్రే రమణ, ఎలక్ట్రానిక్ మీడియా గౌరవ అధ్యక్షులు మార్తి అప్పలరాజు,కే తాతాజీ,యల్ వి రమణ,జెట్టి శంకర్రావు,పల్లా గోవిందా, మాకవరపాలెం, నర్సీపట్నం నుండి మరికొంత మంది మిత్రులు హాజరయ్యారు.

# విద్యుత్ ఛార్జీల పెంపుపై నిరసన




అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ అచ్యుతాపురం జంక్షన్ లో గురువారం సిపిఎం ఆద్వర్యంలో కరెంటు బిల్లులు దండ వేసుకొని నిరసన ర్యాలీ చేపట్టారు . ఈ సందర్భంగా సిపిఎం కన్వీనర్ ఆర్. రాము మాట్లాడుతూ ఉగాదికి రెండు రోజులు ముందు విద్యుత్ చార్జీలు పెంచి రాష్ట్ర ప్రజానీకానికి పెను భారం మోపింది . ఇప్పటికే పెట్రోలు, డీజిల్, గ్యాస్, వంటనూనె వంటి నిత్యావసర వస్తువుల ధరలు పెంచి ప్రజలు సతమతమవుతుంటే మూలిగే నక్క మీద తాటిపండు పడ్డట్టు గృహ వినియోగదారులపై కరెంట్ చార్జీలు భారీగా ధరలు పెంచి సంపన్నులకు నామమాత్రంగా పెంచింది . గత సంవత్సరం విద్యుత్ ట్రూ ఆఫ్ చార్జీలు పేరుతో గతంలో కరెంటు ఛార్జీలు విపరీతంగా భారాలు మోపారు ఇప్పుడు నష్టాల పేరుతో మళ్లీ విద్యుత్ ధరలు పెంచారు కేంద్ర ప్రభుత్వం 2020 విద్యుత్ సవరణ చట్టం ప్రకారం విద్యుత్ నియంత్రణ మండలి అధికారులు పెంచుతున్నామని చెబుతున్నారు ఇటువంటి విధానాలు గతంలో ప్రభుత్వాలు అవలంబించడం వలన అధికారం కోల్పోయారు.

మళ్లీ ఇప్పుడు అదే విధానాలను ఈ ప్రభుత్వాలు అవలంభిస్తున్నాయి 300 యూనిట్లు వినియోగించే వారిపై ఎటువంటి భారం వేయకూడదని పెంచిన విద్యుత్ చార్జీలు ఉపసంహరించుకోవాలన్నారు . ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కె. సోమునాయుడు, పవన్ కుమార్ ,చంటి , ఆనంద్, తదితరులు పాల్గొన్నారు .

## వసతి గృహాలకు

# గ్యాస్ సరఫరా చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

కొయ్యూరు (విజయభాను న్యూస్) : ఆశ్రమ పాఠశాల వసతి గృహాలకు గ్యాస్ సరఫరా చేయాలని హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ యూనియన్ అధ్యక్షుడు టి.మల్లేష్ ఆద్వర్యంలో హాస్టల్ వార్డెన్లు కొయ్యూరు మండల ఏటిడబ్ల్యూఓ జి.మంగవేణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ నవంబర్ నుంచి గ్యాస్ సరఫరా చేయడం లేదన్నారు. ఏప్రిల్ 1 నుంచి ఒంటి పూట బడులు ఇస్తే ఉదయం టిఫెన్ కర్రలతో వండటం వలన ఆలస్యం అవుతుందన్నారు.

కావున తక్షణమే ఏప్రిల్ నుంచి గ్యాస్ సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ జి.తిరుపతిబాబు, రాము, రమేష్, స్వామి, త్రినాధ్, సృజనారత్నం, భవాని, కుమారి పాల్గొన్నారు.

# రేషన్ షాప్ తెరవండి..

యానాం (విజయభాను న్యూస్) : యానాం నియోజకవర్గంలో ఇటీవల జరిగిన మరణ వాంగ్మూలం సంఘటన కు సంబంధించి పలువురు పై కేసు నమోదైన విషయం విదితమే అయితే స్థానిక యూ కే వి నగర్, బీమ్ నగర్ లో ఉన్న రేషన్ షాప్ నెంబర్ 15 తెరవకపోవడం వల్ల ప్రభుత్వం అందించే ఉచిత బియ్యం అందక పలువురు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు తక్షణమే సివిల్ సప్లై, కోపరేటివ్ అధికారులు స్పందించి 15 నెంబర్ రేషన్ షాప్ లో సిబ్బందిని నియమించి వినియోగదారులకు సకాలంలో ఉచిత బియ్యం అందే విధంగా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.



శ్రీ శ్రీ శ్రీ నూకలమ్మ పండుగ సందర్భంగా బర్మా క్యాంప్ నందు వెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారి ప్రాంగణంలో పి.చంద్రశేఖర్, ధర్మేంద్రకుమార్ ఆధ్వర్యంలో గురువారం ప్రసాదం వితరణ చేయడం జరిగింది.
శ్రీ నూకాంబిక కేబుల్ టీవీ వారి సౌజన్యంతో ఈ ప్రసాదం పంపిణీ జరిగింది

# విజయభాను సంపాదకీయం


## మరోమారు లంకనుంచి భారతదేశతీరానికి జనం

తమిళపులులను, తమిళులనూ లంకప్రభుత్వం ఊచకోత కోస్తున్న కాలంలో తమిళనాడుకు వలసలు సాగిన దృశ్యాన్ని గతంలో చూశాం. ఆ స్థాయిలో కాకున్నా ఇప్పుడు మరోమారు లంకనుంచి భారతదేశతీరానికి జనం తరలివస్తున్న వార్తలు వినిపిస్తున్నాయి. అక్రమంగా వస్తున్నవారిని అరెస్టు చేసినట్టు తీరరక్షకదళం ప్రకటనలు చేస్తున్నది. చరిత్రలో కనివినీ ఎరుగనిస్థాయిలో శ్రీలంక ఆర్థికసంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. చమురు కొనుగోలు చేసే శక్తిలేక దిగుమతులు నిలిచిపోయాయి. ఆహారపదార్థాల ధరలు ఆకాశాన్నంటాయి. యుద్ధం పతాకస్థాయిలో ఉన్నప్పుడు కూడా నిరాటంకంగా నడిచిన దినపత్రికలు ఇప్పుడు న్యూస్ ప్రింట్ కొరతతో ప్రచురణ మానుకుంటున్నాయి. కాగితం కొరత తీవ్రస్థాయిలో ఉన్నందున యాభైలక్షలమంది పిల్లలకు నిర్వహించలసిన హైస్కూల్ పరీక్షలను ప్రభుత్వం నిరవధికంగా వాయిదావేసింది. లంక కష్టాలమీద మీడియాలో వస్తున్న కథనాలు చలింపచేసేవిగా ఉన్నాయి.

గోరుచుట్టుపై రోకటిపోటుమాదిరిగా లంక ఆర్థిక కష్టాలున్నాయి. పర్యాటకం ప్రధాన ఆర్థిక వనరుగా ఉన్న లంకను కరోనా మహమ్మారి తీవ్రంగా దెబ్బకొట్టింది. దీనికితోడుగా, సరైన దీర్ఘకాలిక ప్రణాళికలు లేకుండా ప్రభుత్వ హడావుడిగా ఆర్గానిక్ వ్యవసాయంవైపు రైతులను మళ్ళించడంతో ఉన్న కాస్త ఉత్పత్తీ పడిపోయింది. మూలుగుతున్న లంకను ఉక్రెయిన్ యుద్ధం మరిన్ని కష్టాల్లోకి నెట్టేసింది. ముడిచమురు రేటు ఇంకా పెరిగి, దిగుమతులు మరింత తగ్గిపోవడంతో ఆహారోత్పత్తుల ధరలు ఆకాశాన్ని అంటేశాయి. కాగితం, మందులు మాత్రమే కాదు, అనేక కనీసావసరాలను కూడా లంక దిగుమతుల ద్వారానే తీర్చుకుంటుంది. విదేశీమారకద్రవ్య నిల్వలు తీవ్రంగా పడిపోయినస్థితిలో అత్యవసరాలను కూడా వదులుకోవాల్సిన స్థితి ఏర్పడింది. ద్రవ్యోల్బణం లెక్కలు పక్కనబెడితే, బియ్యం రేటు అనతికాలంలోనే యాభైశాతం పెరిగిందనీ, కూరగాయలరేట్లు ఐదురెట్లు పెరిగాయనీ అంటున్నారు. కడుపుపూర్తిగా నింపుకోగలిగే స్తోమత లేకపోవడంతో అధికజనం ఆకలితోనే పడుకుంటున్నారట. ప్రభుత్వం స్కూలు పిల్లల మధ్యాహ్న భోజనంలో కొన్ని పదార్థాలకు కోతబెట్టి, మరికొన్నింటి పరిమాణాన్ని కుదించింది. ప్రజలకు రోజులో గరిష్ఠసమయం క్యూలైన్లలోనే గడిచిపోతోంది. గంటలతరబడి నిలబడడంతో వయోవృద్ధులు కుప్పకూలిపోతున్న వార్తలు కూడా వస్తున్నాయి. క్యూలైన్లలో ఘర్షణలు జరుగుతున్నాయి. గ్యాస్, విద్యుత్, కిరోసిన్ కొరతలతో ప్రజలు వంటకు కూడా తంటాలుపడవలసిన దుస్థితి. ఈ నెల మొదటివారంలో లంక ప్రభుత్వం తన రూపాయి విలువను 15శాతం తగ్గించింది. ప్రస్తుతం దాని విలువ యాభైశాతం మేరకు పడిపోయినట్టు వార్తలు వస్తున్నాయి. రెండేళ్ళక్రితం చేజేతులా రాజపక్స సోదరులను అధికారంలో కూచోబెట్టినందుకు జనం ఎంతో బాధపడుతున్నారట. విచిత్రమేమంటే, తమదేశం ఈ దుర్భరస్థితినుంచి బయటపడుతుందన్న నమ్మకం అత్యధికుల్లో లేకపోవడం. తమ జీవితాల్లో ఇక మార్పురాదనీ, దేశాన్ని విడిచిపోవడం వినా మరోమార్గం లేదనీ ప్రజలు నమ్ముతున్నారట. నిరాశ, నిస్పృహ, ఆగ్రహంతో జనం ఊగిపోతున్నారు. భారీ ప్రాజెక్టుల పేరుతో లంకను పూర్తిగా అప్పుల ఊబిలోకి ముంచివేసింది చైనా. విదేశీ రుణాన్ని తీర్చలేనిస్థాయికి దిగజారి శ్రీలంక అంతర్జాతీయంగా అప్రదిష్టపాలవుతున్నది. మొన్నటిదాకా చైనాతో చేయీచేయీ కలిపిన రాజపక్స సోదరులకు ఈ కష్టకాలంలో భారత్ సాయమూ అవసరపడింది. భారతదేశం కూడా ఎంతో ఉదారంగా రెండు విడతల్లో భారీ ఆర్థికసాయంతో లంకను ఆదుకున్నది కూడా. విదేశాంగమంత్రి జయశంకర్ ఇటీవలే లంకలో పర్యటించి శక్తిమేరకు మరింత సాయం చేస్తామని హామీ ఇచ్చిమరీ వచ్చారు. ఈ విషయంలో చైనాకంటే దూకుడుగా భారత్ వ్యవహరిస్తున్నందుకు విదేశీవ్యవహారాల నిపుణులు సైతం మెచ్చుకుంటున్నారు. మహీంద రాజపక్సే దీర్ఘకాలంగా అమలుచేసిన భారత వ్యతిరేక, చైనా అనుకూల వైఖరి అందరికీ తెలిసిందే. లంక ప్రజలు ఇప్పుడు తిరగబడుతున్నారు కనుక పాలకులు అవసరార్థం సాగిలబడవలసి వస్తున్నది. వారిని అటుంచితే, కష్టకాలంలో లంక ప్రజలను ఆదుకోవడం భారత్ విధి. ఇరుదేశాల బంధం వేల సంవత్సరాలనాటిది. లంకవాసుల మనసు దోచుకోవడానికీ, భారత్ విశ్వసనీయమైన మిత్రదేశమని చెప్పడానికీ ఇది ఓ అవకాశం.

# ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో పాస్‌పోర్ట్ సేవా కేంద్రం

## - రాజ్యసభలో విజయసాయి రెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు



న్యూఢిల్లీ (విజయభాను న్యూస్) : పాస్‌పోర్ట్ సేవా కేంద్రం లేని ప్రతి పార్లమెంట్ నియోజకవర్గం లో పోస్టల్ శాఖతో కలిసి పోస్ట్ ఆఫీసు పాస్‌పోర్ట్ సేవా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు 2017లోనే ప్రకటించినట్లు విదేశాంగ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి వి.మురళీధరన్ తెలిపారు. రాజ్యసభలో గురువారం వైఎస్సార్సీపీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ దేశంలో ప్రస్తుతం మొత్తం 521 పాస్‌పోర్ట్ కేంద్రాలు పని చేస్తున్నట్లు చెప్పారు. ఇందులో 93 పాస్‌పోర్ట్ సేవా కేంద్రాలు, 428 పోస్ట్ ఆఫీసు పాస్‌పోర్ట్ సేవా కేంద్రాలు ఉన్నాయని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో 24 పార్లమెంటరీ నియోజకవర్గాలకు పాస్‌పోర్ట్ సేవా కేంద్రాలు లేదా పోస్ట్ ఆఫీసు పాస్‌పోర్ట్ సేవా కేంద్రాల ద్వారా సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడ రీజనల్ పాస్‌పోర్ట్ కార్యాలయం పరిధిలో తిరుపతి, విజయవాడలోను, విశాఖపట్నం రీజనల్ పాస్‌పోర్ట్ కార్యాలయం పరిధిలో విశాఖపట్నం, భీమవరంలో పాస్‌పోర్ట్ సేవా కేంద్రాలు పని చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

# ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె విజయలక్ష్మి

విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : జిల్లాలో డా వై ఎస్ ఆర్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ పరిధిలోగల ఆరోగ్యమిత్ర, టీం లీడర్ ఉద్యోగాలు అవుట్ సోర్సింగ్ విధానంపై నియామకాలు జరుపుటకు దరఖాస్తులు కోరడమైనదని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె విజయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. 29 ఆరోగ్యమిత్ర పోస్టులు జీతం రూ 15,000/- 3 టీం లీడర్స్ పోస్టులు (జీతం రూ 18,500/-) పోస్టులకు సంబంధించి విద్యార్హతలు ఇతర వివరాలను http:// visakhapatnam.ap.gov.in, http// visakhapatnam.nic.in నందు పొందవచ్చని తెలిపారు. దరఖాస్తును పై వెబ్ సైట్ల నుండి డౌన్లోడ్ చేసుకొని ఏప్రిల్ 7 వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు దరఖాస్తు తో పాటు విద్యార్హతల నకళ్లను జతచేసి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి విశాఖపట్నం వారి కార్యాలయం ప్రాంగణంలో గల ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ కార్యాలయం నందు గల డ్రాప్ బాక్స్ నందు సమర్పించ వలసిందిగా కోరుతున్నారు.

# ఏప్రిల్ 2 నుంచి కోవిడ్ నిబంధనలన్నీ ఎత్తివేత

## శనివారం నుంచి మాస్కులు అవసరంలేదు.. 'మహా' కేబినెట్ నిర్ణయం



ముంబయి: కరోనా కేసులు తగ్గుముఖం పట్టడంతో మహారాష్ట్ర కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ఏప్రిల్ 2 నుంచి రాష్ట్రవ్యాప్తంగా కొవిడ్ ఆంక్షల్ని పూర్తిస్థాయిలో ఎత్తివేయాలని నిర్ణయించింది. కొవిడ్ ప్రారంభ దశలో అమలులోకి తీసుకొచ్చిన డిజాస్టర్ మేనేజ్‌మెంట్ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని కేబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే, కేబినెట్ నిర్ణయించిందని మహారాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి రాజేష్ తోపే వెల్లడించారు. అలాగే, మాస్క్ ధరించడం తప్పనిసరి కాదన్నారు. రెండు డోసులు వేసుకున్న ప్రజలు ముంబయి లోకల్ రైళ్లలో ప్రయాణించవచ్చని ఈ సందర్భంగా ఆయన స్పష్టంచేశారు. అయితే, బలవంతపు నిబంధనలు సడలిస్తున్నామంటే దానర్థం ప్రజలు జాగ్రత్తలు పాటించొద్దని కాదన్నారు. కేంద్ర ప్రభుత్వం, టాస్క్‌ఫోర్స్ కమిటీతో సంప్రదింపుల తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. అయితే, మున్ముందు కరోనా వైరస్‌లాంటి మహమ్మారులు రాకుండా అడ్డుకోవాలంటే ప్రజలంతా మాస్కులు ధరించడం, భౌతికదూరం పాటించడం, వ్యాక్సిన్ వేయించుకోవడం వంటి చర్యలు అవసరమని మహారాష్ట్ర ప్రభుత్వం ఓ ప్రకటనలో పేర్కొంది. మరోవైపు, మహారాష్ట్రలో గురువారం 183 కొవిడ్ కేసులు, ఒక కొవిడ్ మరణం నమోదయ్యాయి. తాజాగా 219మంది రికవరీ కాగా.. రాష్ట్రంలో ప్రస్తుతం 902 క్రియాశీల కేసులు ఉన్నాయి.

# వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీకి సర్వం సిద్ధం

అమరావతి: వైఎస్సార్ పెన్షన్ కానుక కింద రాష్ట్ర వ్యాప్తంగా 61.03 లక్షల మంది లబ్ధిదారులకు పెన్షన్ల పంపిణీకి ప్రభుత్వం సర్వం సిద్ధం చేసినట్లు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 1వ తేదీన నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్ద, వారి చేతికి అందించాలన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంకల్పంలో భాగంగా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. శుక్రవారం (ఏప్రిల్ 1వ తేదీ) తెల్లవారుజాము నుంచే వాలంటీర్లు పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. ఈ మేరకు పెన్షన్ల కోసం ప్రభుత్వం రూ.1551.16 కోట్లు ఇప్పటికే విడుదల చేసిందని తెలిపారు. ఈ మొత్తాలను గ్రామ, వార్డు సచివాలయాలకు పంపిణీ చేశారని తెలిపారు. సచివాలయాల ద్వారా వాలంటీర్లు పెన్షన్ మొత్తాలను నగదు రూపంలో లబ్ధిదారుల ఇంటికి వెళ్ళి అందచేస్తారన్నారు. ఇందుకోసం 2.66 లక్షల మంది వాలంటీర్లు సిద్దంగా ఉన్నారన్నారు.

# కవి సమయం

## ఓటు రాజ్యము

దేవుని సంపద మనుష్యుల్లారా...
దప్పికి కరువు దేశం గాదా?
నడిపిన వారికి దయ వుండాలి?
ఎల్తిగ లేక నడపాలండి.
ఎప్పుడు పోవును పేదరికాలు?
తిప్పలు తోను జనులకు బతుకు
కడిగిన కొలది పేదలు హెచ్చు
తప్పవ యీ బతుకులు ప్రజలకు.
ఓటు రాజ్యము - ధరలకు పెరుగు
ఏమికొందుమా - గుండెకు బెగులు
ఎట్లా... అంటే...?
కాదను కుంటే...?
అట్లా... అయితే..?
పని, పాట్లంతే?
ఐక్య వేదికలు పెడుతున్నా...
చర్చలతోనూ...
కాలయాపనా...
కాలం నడకలు కాలందే...
మాటలు, వరుసలు మాటలవే...
మారేదెప్పుడు మన చోట...
మారేదెప్పుడు పాలన బాట.
జనాలుతో... జగడమాడితే...?
గొప్పకాదురా?
ధరలను బాగ అదుపు చేయరా...
జనాలు మీకు పూజింతురు రా...

...కవితా రచన
మజ్జి శ్యామసుందరరావు

# పంచాంగం


మాసం : ఫాల్గుణ; తిథి : బ.అమావాస్య ఉ.11.49; ఉత్తరాభాద్ర ఉ.10.43; రా.వ.11.01ల 12.39.

శుక్రవారం 01 -04 -2022

a **మేషం**: ప్రేమికుల మధ్య నూతన ఆలోచనలు స్ఫురిస్తాయి. ఎప్పటి నుంచో వాయిదా పడుతున్న వస్తున్న పనులు పునఃప్రారంభించాలనే ఆలోచన స్ఫురిస్తుంది. b **వృషభం** : ఆకస్మిక ఖర్చులు ఆందోళన కలిగిస్తాయి. నిరుద్యోగులకు కీలకమైన వ్యవహారాలలో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. స్త్రీలకు వాహనం నడుపునపుడు మెళకువ అవసరం. ఆడిటర్లకు, అకౌంట్స్ రంగాల వారికి పనిభారం అధికంగా ఉంటుంది. c **మిధునం** : చిన్నతరహా పరిశ్రమలలో వారికి శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. క్రయ విక్రయాలు సామాన్యం. మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. ఖర్చులు పెరగటంతో రుణ యత్నాలు, చేబదుళ్లు స్వీకరిస్తారు. d **కర్కాటకం** : ప్రణాళికా బద్ధంగా వ్యవహరించి అనుకున్నది సాధిస్తారు. అనుకోకుండా ఏర్పడిన ఒక స్నేహబంధం భవిష్యత్‌లో మీకు మంచే చేస్తుంది. సంతానం విద్య, ఆరోగ్యం పట్ల శ్రద్ధ కనబరుస్తారు. ఖర్చులు సామాన్యం. e **సింహం** : మొండి బాకా యిలు వసూలు కాగలవు. అనుకున్న పనులు కొంత ముందు వెనుకలుగనైనా సంతృప్తి కరంగా పూర్తి చేస్తారు. వస్త్రాలు, విలువైన వస్తువులు సమకూర్చు కుంటారు. కుటుంబ విషయాలు, ఆర్థిక లావాదేవీలకు అధిక ప్రాధాన్యం ఇస్తారు. f **కన్య** : నిరుద్యోగుల ఆలోచనలు ఉపాధి పథకాల దిశగా సాగు తాయి. అనుకున్న పనులు కొంత ముందు వెనుకలుగానైన సంతృప్తి కరంగా పూర్తి చేస్తారు. పత్రిక, ప్రైవేటు సంస్థలలో వారికి మార్పులు అను కూలిస్తాయి. g **తుల** : దూర ప్రయాణాలలో మెళకువ అవసరం. తలపెట్టిన పనుల్లో ఒకింత జాప్యం, చికాకు తప్పదు. స్త్రీలు షాపింగ్ వ్యవహారా లలో అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్త అవసరం. ఆత్మీయుల నుంచి సహాయాన్ని పొందుతారు. h **వృశ్చికం** : విద్యార్థులు అతి కష్టం మీద పై చదువులకు అవకాశం లభిస్తుంది. మీ సంతానం భవిష్యత్ గురించి కొత్త కొత్త ప్రణాళికలు రూపొందిస్తారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సంతృప్తి, పురోభి వృద్ధి. చేతి వృత్తుల వారికి ఓర్పు, నేర్పు ఎంతో అవసరం. నూతన పరిచయాలు ఏర్పడతాయి. i **ధనుస్సు** : వాహనం నడుపునపుటలో మెళకువ అవసరం. రాజకీయ నాయకులకు పదవి సమస్యలు అధికమవుతాయి. మిత్రుల సహకారంచో ఓ సమస్యను సునాయాసంగా పరిష్కరిస్తారు. కంప్యూటర్ రంగాల వారికి పురోభివృద్ధి. ఇచ్చిపుచ్చుకునే వ్యవహారాలు, వాణిజ్య ఒప్పందాల్లో మెళకువ వహించిండి. j **మకరం** : సోదరీ, సోదరుల మధ్య ఆస్తి విషయాలు గూర్చి తగాదాలు రావచ్చు. దైవ కార్యాలలో పాల్గొంటారు. రావలసిన ధనం చేతికందకపోవడంతో రుణం తీర్చాలనే మీ యత్నం నెరవేరగలదు. నిరుద్యో గులకు ఎప్పటి నుంచో వాయిదా పడుతూ వస్తున్న పనులు పునః ప్రారం భించాలనే ఆలోచన స్ఫురిస్తుంది. k **కుంభం** : కీలకమైన వ్యవహారాలలో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవలసి ఉంటుంది. గృహంలో శుభకార్యం చేయాలనే ఆలోచన స్ఫురిస్తుంది. స్త్రీలు అదనపు సంపాదన దిశగా ఆలోచన చేస్తారు. L **మీనం** : కొత్తగా చేపట్టిన వ్యాపారాల్లో క్రమేణా నిలదొక్కుకుంటారు. ప్రముఖులతో ముఖ్య వ్యవహారంపై సంప్రది ంపులు జరుపుతారు. రుణ యత్నాల్లో ఆటంకాలు తొలగిపోతాయి. రావలసిన ధనం చేతికందుతుంది. గృహంలో దైవ కార్యక్రమాలుచేయుట వంటి శుభ పరి ణామాలు ఎదుర్కొంటారు. స్త్రీలకు పనిభారం అధికం.

# సంకీర్తన

## అదే సుబ్రహ్మణ్యస్వామి మహిమ!



భక్తుల కోరికలను నెరవేర్చడం కోసం సుబ్రహ్మణ్య స్వామి వివిధ ప్రదేశాల్లో అవతరించాడు. అలాంటి విశిష్టమైన క్షేత్రాల్లో ఒకటి అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం 'కోటంక' గ్రామంలో దర్శనమిస్తుంది. ఇక్కడి సుబ్రహ్మణ్య స్వామి మహి మాన్వితుడని భక్తులు విశ్వసిస్తుంటారు. ఇక్కడ స్వామి స్వయంభువుగా వెలిశాడనీ .. పూర్వం స్వామి సర్ప రూపంలో మహర్షులకు దర్శనమిస్తూ వుండేవాడని చెబుతుంటారు.

ఇక్కడ స్వామివారి సన్నిధిలో పాతాళగంగ వుంది. ఆనాటి నుంచి ఈనాటి వరకూ ఇందులోని నీటి ధార తగ్గకపోవడం విశేషంగా చెప్పుకుంటూ వుంటారు. ఇది స్వామివారి మహిమగా విశ్వసిస్తూ వుంటారు. ఈ నీటిని స్వామివారి అభిషేకానికి ఉపయోగిస్తారు. పాతాళ గంగలోని నీటిని తీర్థంగా స్వీకరించడానికి భక్తులు మరింత ఆసక్తిని చూపుతారు.

ఈ నీటిని తీర్థంగా స్వీకరించడం వలన, దీర్ఘకాలిక వ్యాధులు తగ్గుముఖం పడతాయని అనుభవపూర్వకంగా చెబుతుంటారు. వివాహం విషయంలోను .. సంతాన భాగ్యం విషయంలోను ఆలస్యమవుతున్నప్పుడు, ఈ స్వామిని దర్శించుకుని మనసులో మాట చెప్పుకుంటే ఆ కోరిక నెరవేరుతుందని అంటారు. ఈ క్షేత్రంలో అడుగుపెట్టడం వలన సమస్త దోషాలు తొలగిపోతాయనీ, పుణ్యఫలాలు చేకూరతాయని చెబుతారు. విశేషమైన పర్వదినాల్లో స్వామివారిని దర్శించుకునే భక్తుల సంఖ్య ఎక్కువగా వుంటుంది. ఆహ్లాదకరమైన ఈ క్షేత్రాన్ని దర్శించడం వలన మనసుకు ఎంతో ప్రశాంతత లభిస్తుంది.

## శివలింగారాధన ఫలితం!



పరమశివుడు లింగరూపంలో ఆవిర్భవించి, భక్తులచే పూజాభిషేకాలు అందుకుంటున్నాడు. శివలింగారాధన వలన విశేషమైన ఫలితాలు కలుగుతాయని ఆధ్యాత్మిక గ్రంథాలు చెబుతున్నాయి. బంగారం .. వెండి వంటి లోహపదార్థాలతో తయారు చేయబడిన శివలింగాలను, బాణలింగం .. స్పటిక లింగం వంటి వాటితో రూపొందించబడిన శివలింగాలను పూజించడంవలన విశేషమైన ఫలితాలు కలుగుతాయని చెప్పబడుతోంది. మట్టితోను .. వెన్నతోను .. పిండితోను ఇలా వివిధ రకాల పదార్థాలతో తయారుచేయబడిన శివలింగాలను ఆరాధించడం వలన, పుణ్యరాశి పెరుగుతుంది. మనసులోని కోరికలను బట్టి ఆయా శివలింగ రూపా లను పూజించవలసి వుంటుంది. సాధా రణంగా చాలామంది ఆరోగ్యాన్ని .. ఐశ్వ ర్యాన్ని కోరుకోవడం జరుగుతూ వుంటుంది. ఆనందకరమైన జీవితాన్ని గడపడానికి ఐశ్వర్యం .. ఆరోగ్యం రెండూ అవసరమే. అందువలన వాటిని కోరుకోవడం జరుగుతూ వుంటుంది.'పటిక బెల్లం'తో తయారు చేయబడిన శివలింగాన్ని పూజించడం వలన, ఆరోగ్యం కలుగుతుందని చెప్పబడుతోంది. ఇక ఐశ్వర్యాన్ని కోరుకునేవారు 'కపిల గోవు' పేడతో చేసిన శివలింగాన్ని ఆరాధించవలసి ఉంటుంది. అత్యంత భక్తిశ్రద్ధలతో ఈ శివలింగాలను పూజించడం వలన, ఆశించిన ఫలితం తప్పక లభిస్తుందని స్పష్టం చేయబడుతోంది.

# పెంచిన విద్యుత్ ఛార్జీలు భేషరుతుగా తగ్గించాలి

## సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు



అనంతగిరి(విజయభాను న్యూస్) : అనంతగిరి విజయబాను న్యూస్, తేదీ: 31- 3 -20 22,విద్యుత్ చార్జీలు భారీగా పెంచడాన్ని వ్యతిరేకంగా సిపిఎం అనంతగిరి మండల కమిటీ అధ్వర్యంలో కరెంట్ ఆఫీస్ వద్ద ధర్నా చేయడం జరిగింది. లిఈ కార్యక్రమాన్ని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు, మాట్లాడుతూలి రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట తప్పి కార్పొరేట్ గుమస్తాగా పని చేస్తూ సామాన్యులపై మోయలేని విద్యుత్ భారాలు విపరీతంగా మోపింది గతంలో ప్రతిపక్ష హొదాలో ఉన్నప్పుడు ప్రజలకు ఓదార్పు యాత్రలో భాగంగా కరెంట్ చార్జీలు బాదుడే బాదుడు గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు బాదుడే బాదుడు ఇది మన ప్రభుత్వ పాలన అంటూ ప్రచారం చేసి అధికారంలో వచ్చిన తర్వాత గత ప్రభుత్వం చేసిన విధంగానే కరెంట్ చార్జీలు బాదుడే బాదుడు సామాన్యులకు నడ్డివిరిచే విధంగా విచ్చలవిడిగా కరెంట్ చార్జీలు పెంచడం బాధాకరం పేదలకు ఉచిత కరెంటు ఇస్తామని హామీ ఇచ్చి 400 యూనిట్లు దాటితే అదనంగా యాభై ఐదు పైసలు ప్రతి యూనిట్కు పెంచుతూ నిర్ణయం తీసుకోవడం సరైనది కాదు 0-30 యునిట్లుబీ31-75 యూనిట్లుబీ 76 యూనిట్ల నుంచి 125 యునిట్లుబీ 126-400 యూనిట్లు కు పైన ఈ రకంగా సామాన్యుల దగ్గర పైసలు వసూలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం పూనుకోవడం ఇది సామాన్యుల కు పరిపాలించే ప్రభుత్వం కాదు కాబట్టే ముక్కు పిండి వసూలు చేయాలని విద్యుత్ ఛార్జీలు విపరీతంగా జగన్ ప్రభుత్వం పెంచింది. ఒకపక్క సామాన్యులు నిత్యావసర ధరలు భరించలేక పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక శ్రమ దోపిడీకి గురి అవుతుంటే రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాల్సి పోయి బడా పెట్టుబడిదారులకు విద్యుత్ డిస్కం లు కట్టబెట్టి సామాన్యులపై భారం మోపడం సరైనది కాదు తక్షణమే పెంచిన కరెంట్ చార్జీలు తగ్గించకపోతే భవిష్యత్తులో గత చంద్రబాబునాయుడు ప్రభుత్వానికి ఏ విధంగా అయితే ప్రజలు గుణపాఠం నేర్పించారో ప్రస్తుతం పెంచిన విద్యుత్ చార్జీలు భరిస్తున్న సామాన్యులు అదే గుణపాఠం వైసీపీ ప్రభుత్వానికి చెప్తారని ఈ సందర్భంగా హెచ్చరించడం జరిగింది. లిఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్య దర్శి సొమ్మేల నాగులు, గిరిజన సంఘం మండల అధ్యక్షులు జన్ని సుబ్బారావు మహిళ సంఘం అధ్యక్షులు బాక కసులమ్మ డిసరి శ్రావణి జన్ని దేవి ముక్త తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు ఆధ్వర్యంలో

# అంగన్‌వాడీ కేంద్రంనకు బీజేపీ బృందం పర్యటన



పాడేరు. (విజయభాను) జి.మాడుగుల మండల పంచాయతీ రోలంగిపుట్టు గ్రామంలో గల అంగన్ వాడి కేంద్ర కు బీజేపీ భృంధం మరియు కురుసా ఉమామహేశ్వరరావు బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు ఆధ్వర్యంలో సందర్శించి పిల్లలు ,గర్భిణీ ,బాలింతలు ఎంత మంది తెలుసుకోడం జరిగింది.అలాగే ప్రధాన మంత్రి పోషక అభినయ యోజన ద్వారా ఇస్తున్న గ్రుడ్లు, పాలు, చెక్కిలు,భేల్లం, బాల అమృతం సరుకులు అందిస్తున్నారా లేదా మరియు అక్కడ ఉన్న పిల్లలు,గర్భిణీ ఆరోగ్యం,బారు ఎలాగా ఉన్నది అన్ని తెలుసుకోడాం జరిగింది. ఆ ఊరి పిల్లలు కుటుంబ సభ్యులు అన్ని విషయాలు అడిగి ఈ పోషకాలు గౌ,శ్రీ నరేంద్రమోదీ ప్రవేశ పెట్టిన ప్రధాన మంత్రి పోషక అభినయ యోజన పధకాలు ధ్వారా వస్తుదాని తెలయజయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కురుసా ఉమామహేశ్వరరావు బీజేపీ రాష్ట్ర గిరిజన అధ్యక్షులు, కురుసా రాజరావు రాష్ట్ర గిరిజన మోర్చా ఉత్తరాంధ్ర జోనల్ ఇంచార్జ్, నందోలి ఉమామహేష్ రాష్ట్ర యువ మోర్చా కార్యవర్గ సభ్యులు,కాకరి చిన్నయ్య రాష్ట్ర గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు ,సల్ల రామకృష్ణ అరకు జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీ మాజీ ఎంపీటీసీకి కన్నీటి వీడ్కోలు కుటుంబానికీ అండగా ఉంటాం

## పాడే మోస్తున్న మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్



పాడేరు (విజయభాను న్యూస్) : హుకుంపేట మండలం గడికించు మండ పంచాయితి కడికించుమండ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపిటీసీ బాకురు గోపాల్ రాజు కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ తుది శ్వాస విడిచారు విషయం తెలుసుకున్న అరకు నియోజకవర్గ ఇంచార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్, మాజీ ఎస్సి ఎస్టీ కమిషన్ మెంబర్ సివేరి అబ్రహం గడికించుమండ గ్రామానికి చేరుకుని బాకురు గోపాల్ రాజు పార్థివ దేహానికి ఘన నివాళి అర్పించి తెలుగుదేశం పార్టీ జెండా కప్పి కొద్దిసేపు మౌనం పాటించి గోపాల్ రాజు అమర్ రహే అంటూ నినాదాలు చేసిన అనంతరం గోపాల్ రాజు పార్థివ దేహాని పాడే మాజీ మంత్రి కీడారి శ్రావణ్ కుమార్,మాజీ ఎస్సి ఎస్టీ కమిషన్ మెంబర్ సివేరి అబ్రహం పాడే మోశారు మాజీ మంత్రి వెంట టీడీపీ సీనియర్ నాయకులు బొర్రా నాగరాజు,బాకురు సర్పంచ్ బాకురు వెంకటరమణ రాజు,మాజీ జెడ్పీటీసీ సాగర సుబ్బారావు, మండల అధ్యక్షులు తులసీరావు, ఉపాధ్యక్షురాలు సూర్యకాంతం,దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి,అరకు నియోజవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షుడు పలసీ శశి భూషణ్ నాయుడు, మాజీ సర్పంచ్ పల్టసింగి కామేశ్వరరావు,మాజీ ఎంపీటీసీ సత్యవతి,మాజీ సర్పంచ్ కూడ వెంకటరావు, మాజీ సర్పంచ్ వాసుదేవరావు, టీడిపి నాయకులు అప్పల స్వామి, చప్పాలి శంకర్రావు, చందర్ రావు,వెంకట్,కృష్ణ రావు తదితరులు పాల్గొన్నారు.



# పోషణ పక్వాడ పై అవహగాహన బైక్ ర్యాలీ



సబ్బవరం (విజయభాను న్యూస్) : స్థానిక ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ పై సబ్బవరం ప్రాజెక్టు స్థాయి అవగాహన బైక్ ర్యాలీ ని గురువారం నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీని స్థానిక ఎంపీడీఓ రమేష్ నాయుడు, స్థానిక సర్పంచ్ డి. ప్రసాదరావు, ఎంపీటీసీ గొర్లి కృష్ణ చైతన్య, నోడల్ ఆఫీసర్ శ్రీకళ, సి డి పి ఓ, కె ఎల్ ఆర్ కె కుమారి లు జెండా ఊపి ప్రారంభించారు.ఈ బైక్ ర్యాలీని స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ నుండి ఐసిడిఎస్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఐ సి డి ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ పోషకాహారం ప్రాముఖ్యత, రక్తహీనత నివారణ, లింగ వివక్ష నిర్మూలన, నీటిపొదుపు లోకల్ ఫుడ్ తో పోషకాహారం తయారీ పై అవగాహన కల్పించారు.అంగన్వాడీ వర్కర్లు తయారు చేసిన పోషకాహార ప్రదర్శన ను పరిశీలించారు. అలాగే మహిళా సాధికారత పై అంగన్వాడీ కార్యకర్తలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమంలో...

సర్పంచ్ డి. ప్రసాదరావు, ఎంపీటీసీ గొర్లి కృష్ణ చైతన్య, నోడల్ ఆఫీసర్ శ్రీకళ, సి డి పి ఓ, కె ఎల్ ఆర్ కె కుమారి పలువురు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కౌమార బాలికలు ఆరోగ్యవంతమైన

# సమాజ నిర్మాణానికి కృషి చేయాలి



గాజువాక : (విజయభాను న్యూస్ ): యువత ముఖ్యంగా కౌమార బాలికలు ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని యూనిసెఫ్ కమ్యూనికేషన్ ఫర్ డెవలప్ మెంట్ కన్సల్టెంట్ శ్రీ వి. కిషోర్ కుమార్ అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాలలో యూనిసెఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిస్క్ కమ్యూనికేషన్, కమ్యూనిటీ ఎంగేజ్మెంట్ ప్రాజెక్ట్ అమలు జరుగుతున్న తీరును ఆయన సమీక్షిస్తూ- పీర్ లీడర్లు, జాతీయ సేవా పథకం వలంటీర్లు వ్యాక్సినేషన్ పై, పౌష్టికాహారం పై, బాల్య వివాహాల పై, పారిశుధ్యం పై- ప్రజల్లో, సమాజంలో విస్తృత అవగాహన కలిగించాలని అన్నారు. వలంటీర్ల పనితీరు పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తున్న సెయింట్ ఆన్స్ కళాశాల యాజమాన్యాన్ని, అధ్యాపకులను అభినందించారు. వాలంటీర్ల క్షేత్రస్థాయి అనుభవాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో...

కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.సిస్టర్ ప్రేమకుమారి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ జానీస్, జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, సీనియర్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయదేవి, పీర్ లీడర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీ కిషోర్ కుమార్ ను శాలువా, జ్ఞాపికలతో కళాశాల యాజమాన్యం సత్కరించింది.

## భక్తులతో కిటకిటలాడిన ముసిడిపాలెం నూకాలమ్మ ఆలయం



మాకవరపాలెం, (విజయభాను న్యూస్ ):కొత్తఅమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం మాకవరపాలెం మండలం ముషిడిపాలెం నూకాలమ్మ ఆలయంలో భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచి అమ్మవారి ఆలయానికి చేరుకొని చీర, పసుపు, కుంకుమ సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తుల అధిక సంఖ్యలో రావడంతో ఆలయం వద్ద సందడి వాతావరణం నెలకొంది.

## దివాకర్ కౌశిక్ నుండి

## గిరీష్ చంద్రచౌక్స్ బియుహెచ్ గా బాధ్యతలు స్వీకరణ



పరవాడ (విజయభాను న్యూస్) : గిరీష్ చంద్ర చౌక్సే, దివాకర్ కౌశిక్ నుండి గురువారం ఎన్టీపిసి సింహాద్రి, పరవాడ మండలం విస్కపట్నం వద్ద స్టేషన్ హెడ్ (బియుహెచ్ )గా బాధ్యతలు స్వీకరించారు. గిరీష్ చంద్ర చౌక్సే 28.12.1962లో జన్మించారు. మరియు ప్రభుత్వం నుండి ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో గ్రాడ్యుయేట్ చేసారు. జబల్‌పూర్‌లోని ఎంజీ కళాశాల, 1984లో ఎన్‌టీపీసీలో ఎగ్జిక్యూటివ్ ట్రైనీగా చేరారు.శిక్షణ తర్వాత అతని మొదటి పోస్టింగ్ 1985లో రామగుండంలో ఆపరేషన్ విభాగంలో జరిగింది. అంతకుముందు అతను రామగుండం, వింధ్యాచల్ మరియు రిహాండ్‌లోని ఎన్టీపిసి యొక్క వివిధ స్టేషన్లలో పనిచేశాడు మరియు మూడు దశాబ్దాల కెరీర్‌లో అనేక ముఖ్యమైన పదవులను నిర్వహించాడు.

పవర్ ప్లాంట్ నిర్వహణలో ఆయనకు గొప్ప అనుభవం ఉంది,అతను 2016 సంవత్సరంలో అడ్వాన్స్‌డ్ షట్‌డౌన్, టర్న్ ఎరౌండ్ మరియు అవుట్‌టేజ్‌లో విదేశీ శిక్షణ కూడా పొందాడు.పవర్ స్టేషన్ అధిపతిగా, గిరీష్ చంద్ర చౌక్ (హెచ్ ఒపి) సింహాద్రి ప్లాంట్ యొక్క అన్ని కార్యకలాపాలను సమన్వయం చేస్తారు. దివాకర్ కౌశిక్ చీఫ్ జనరల్ మేనేజర్ (సింహాద్రి)ని సింహాద్రి బృందం గురువారంన లారా చీఫ్ జనరల్ మేనేజర్‌గా బదిలీ చేసిన సందర్భంగా ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా దివాకర్ కౌశిక్ మాట్లాడుతూ సింహాద్రి టీమ్‌ని తన పదవీ కాలంలో అద్భుతమైన సహకారం అందించినందుకు ప్రశంసించారు మరియు మరియు సింహాద్రి బ్రాండ్ చెక్కుచెదరకుండా ఉంచడానికి మరియు పర్యావరణం మరియు భద్రతపై దృష్టి సారించి మరింత ఉన్నత స్థాయిని సాధించడానికి వారి ఉత్తమ ప్రయత్నాలను కొనసాగించాలని అభ్యర్థించారు

.ఈ సత్కార కార్యక్రమంలో మాట్లాడుతూ బి. రామారావు సిజిఎం (ఎఫ్ఐఎన్), ఎస్ గోవిందరాజన్ జిజిఎం (సి అండ్ ఎం), సింహాద్రికి చెందిన అన్ని జిఎంలు, అన్ని డిపార్ట్‌మెంట్ల ఎస్ఎస్‌సి మరియు హెచ్ఒడిలు మరియు యూనియన్ మరియు అసోసియేషన్ ఆఫీస్ బేరర్లు సింహాద్రిలో దివాకర్ కౌశిక్ సహకారాన్ని హైలైట్ చేశారు.

# లింగంపేట నూకాలమ్మ తల్లి జాతరకు ఏర్పాట్లు

గొలుగొండ (విజయభాను న్యూస్) : గొలుగొండ మండలం లింగంపేట గ్రామంలో కొత్త అమావాస్య పురస్క రించుకొని ప్రతీ ఏటా ఆనవాయితీగా జరుపుతున్న నూకాలమ్మ తల్లి జాతరను తొమ్మిది రోజుల పాటు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయని దేవస్థానం చైర్మన్ బందల నూకరత్నం తెలిపారు. ఈ జాతర సందర్భంగా చోద్యం గ్రామం నుండి అమ్మవారి గుడి వరకు భారీ విద్యుత్ దీపాలతో అలంకరించామన్నారు.

పండుగ సందర్భంగా....

ఎడ్లబండ్ల పందాలు, కబడ్డీ పోటీలు నిర్వహిస్తు న్నామన్నారు.

## బీమ్లా బైక్ కాంటెస్ట్ పై ఆహా బైక్ ప్రచారం...



**విశాఖపట్నం :** ఆహా లో బీమ్లా నాయక్ సినిమా వీక్షించి కాంటెస్ట్ లో పాల్గొని విజేత గా నిలిచిన వ్యక్తి కి పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ బైక్ ను సొంతం చేసుకోవచ్చు అని ఆహా యాప్ ప్రతినిధులు చెప్పారు. బీమ్లా నాయక్ బైక్ కాంటెస్ట్ పై ఆహా యాప్ ప్రతినిధులు గాజువాక లో బైక్ లపై ప్రచారం నిర్వహించారు. ఆహా యాప్ ను సబ్ స్క్రైబ్ చేసుకో.... బుల్లెట్ బండి గెలుచుకో అనే పేరుతో నిర్వహించిన ఈ ర్యాలీ గాజువాక నుండి వడ్లపూడి వరకు కొనసాగించారు. ర్యాలీ ఆద్యంతం ఆహా యాప్ ప్రతినిధులు వినూత్నంగా ప్రచారం నిర్వహించి అందర్నీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా సహాయ ప్రతినిధులు మాట్లాడుతూ ఆహా ఓటీటీ లో అనునిత్యం కొత్త సినిమాలు వెబ్ సిరీస్ కార్యక్రమాలు అన్నారు అలరిస్తుంది అన్నారు ప్రతి ఒక్కరు ఆహా డౌన్లోడ్ చేసుకుని ఆనందంగా సరి కొత్త సినిమాలు వీక్షించాలి అన్నారు. ఆహా లో మార్చి 24న పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన బీమ్లా నాయక్ చిత్రాన్ని విడుదల చేసింది అన్నారు. పవర్ స్టార్ అభిమానులకు, ప్రజలకు ఆహా సంస్థ ఆకర్షణీయమైన బహుమతులు అందిస్తున్నారన్నారు. బీమ్లా నాయక్ వీక్షిస్తూ కాంటెస్ట్ లో పాల్గొనాలని కోరారు. ప్రధాన లక్కీ డ్రా విజేత కు పవన్ కళ్యాణ్ భీమ్లా నాయక్ చిత్రంలో ఉపయోగించిన బుల్లెట్ బండి ని బహుమతి గా ఉన్నట్టు చెప్పారు. మిగతా సభ్యులకు విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులు కూడా ఆహా సంస్థ ఇవ్వనున్నట్టు చెప్పారు. ఆహా యాప్ ను డౌన్లోడ్ చేసుకుని ని దీని ద్వారా సినిమా మా స్టాప్ సబ్స్క్రైబ్ చేసుకుని బహుమతులు గెలుచు కోవాలి అన్నారు. ఆహా తమ సబ్స్క్రైబర్లు కు అందిస్తున్న ఈ గొప్ప అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆహా బీమ్లా నాయక్ బైక్ ర్యాలీ కి ప్రజలనుంచి విశేష స్పందన లభించింది.

# రాయప్ప సేవలు అజరామం

## ఈడీ యస్సీ కార్పొరేషన్



ఒంగోలు (విజయభాను న్యూస్) : యస్సి కార్పొరేషన్ కార్యాలయంలో 30 సంవత్సరాలు సేవాలాందించి పదవి విర మణ చేసిన కొనతం రాయప్పను కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తూతిక శ్రీనివాస విశ్వనాథ్ ఘనంగా సన్మానించారు. సంధ సర్భంగా ఈడీ శ్రీనివాస విశ్వనాథ్ మాట్లాడుతూ రాయప్ప నిబద్ధతగల ఉద్యోగానికి నేటి తరం ఉద్యోగులకు మార్గ దర్శన్ని కొనియాడారు. మూడు దశాబ్దాలుగా జిల్లాలో యస్సిలకు కార్పొరేషనుకు అందించిన సేవలు అజరామమని ఉద్యోగి స్థాయిని బట్టి గౌరవం పొందరని తాను శాఖపరంగా అందించిన సేవాలాద్వారా మన్ననలను పొందుతారని విశ్వనాథ్ అన్నారు. సందర్భంగా సిబ్బంది రాయప్ప, మాణిక్యం దంపతులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ అధికారి సూర్యనారాయణ శర్మ, సహా ఎగ్జిక్యూటివ్ అధికారి మున్నంగి లక్ష్మయ్య, కొమ్ము గోపాల్, మేకల శ్రీను, దారా వెంకటమ్మ, మురళి తదితరులు పాల్గొన్నారు.

# చిలకలగెడ్డ పంచాయతీ రొంపల్లి పంచాయతీలను కలిపే రోడ్డునకు శాసనసభ్యులు చెట్టి ఫాల్గుణ శంకుస్థాపన



**అనంతగిరి ( విజయభాను న్యూస్) :** అనంతగిరి మండలం శివారు గ్రామాలలో గత స్వాతంత్ర్యానికి ముందు నుండి ఉన్న సమస్యను తీర్చుతూ: ఈరోజు శంకుస్థాపన కార్యక్రమం విజయవంతంగా ఆయా గ్రామాల ప్రజలు ఆనంద పడేలా శంకుస్థాపన చేసిన శాసనసభ్ శ్రీ చెట్టి ఫాల్గుణ. ఈ సందర్భంగా ఫాల్గుణ మాట్లాడుతూ మాది మాటలు ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వానమని విశాఖపట్నం విజయనగరం రెండు జిల్లాల గత స్వాతంత్ర్యానికి ముందు నుంచి వున్న సమస్య రెండు జిల్లాల్లో చిలకలగెడ్డ, రొంపల్లి, డీకే పర్తి మూడు పంచాయతీలలో 50 గ్రామాలకు మేలు చేయ గౌరుట కొరకు గోస్తని నదిపై (ఎస్ సిఏ) గ్రాంటు లో 2.2 కోట్ల రూపాయల వ్యయంతో వంతెన అలాగే జీలుగులపాడు నుంచి రొంపల్లి వరకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా మొత్తం 22 కిలోమీటర్లు గాను.. 8.83 కోట్లతో రహదారి పనులు.. గోస్థానినదిపై వంతెన (బ్రిడ్జి) లేకపోవడంతో 50 గ్రామాలలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతూ గొస్తని నది దాటే క్రమంలో గతంలో పలువులు గిరిజనులు మృత్యువాత పడిన ఘటనలు ఎన్నో ఉన్నాయి అందుకుగాను వాటన్నిటిని దృష్టిలో పెట్టుకొని నేను ఈ యొక్క పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని అతి కొద్ది రోజులలోనే మీ అందరికీ అందుబాటులోకి వస్తుందని ఎల్లప్పుడు మీ సేవకుడిగా నిరంతరం మీ మంచి కోరుతూ మీకు సేవ చేయడమే నా బాధ్యతగ వుంటానని గిరిజన పక్షపాతి.. శాసనసభ్యులు..

చెట్టి ఫాల్గుణ అన్నారు..ఎన్ని ప్రభుత్వాలు మరీనా ఎంత మంది శాసనసభ్యులు మారినా సమస్య పరిష్కారం కాలేదు. కానీ ప్రస్తుత అరకు నియోజకవర్గం శాసనసభ్యులు.. గిరిజన ప్రజల సేవకుడు. చెట్టి పాల్గుణ ప్రత్యేక చొరవతో (ఐటీడీఏ) పాడేరు ప్రాజెక్ట్ అధికారి రోణంకి గోపాలకృష్ణ సహకారంతో వంతెన రహదారిని నిధులు మంజూరు పనులు ప్రారంభం అయినందుకు..జగన్ అన్న ప్రభుత్వానికి స్థానిక అరకు శాసనసభ్యులు ప్రత్యేక చొరవపై ఆయా గ్రామాల గిరిజనులు హర్షం వ్యక్తం చేస్తు నేడు ఆయా గ్రామాల్లో పండగ వాతావరణంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు..అనంతగిరి మండలంలోని చిలకలగెడ్డ గ్రామ పంచాయితీ జీలుగులపాడు గ్రామములో ఏర్పాటు చేసిన శంకుస్థాపన కార్యక్రమంలో.. పాడేరు (ఐటీడీఏ) ప్రాజెక్టు అధికారి..రోణంకి గోపాలకృష్ణ అనంతగిరి మండలం ప్రజా పరిషత్ అధ్యక్షురాలు.. (ఎంపీపీ) శెట్టి నీలవేణి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్టీసెల్ ప్రధాన కార్యదర్శి. సీని నాయకులు..శెట్టి గంగాధర్ స్వామి శృంగవరపుకోట మాజీ శాసన సభ్యురాలు. శోభా హైమవతి దేవి అనంతగిరి మండలం జెడ్పీటీసీ సభ్యుడు.దీసరి గంగరాజు చిలకలగడ్డ ఎంపీటీసీ సభ్యురాలు..శ్రీమతి తెడబారికి మితుల అనంతగిరి మండలం ప్రాథమిక వ్యవసాయ సహకార సంస్థ (పీఏసీఎస్) చైర్మన్..పాడి కృష్ణమూర్తిఅనంతగిరి మండల కో-అప్షన్ మెంబర్..షేక్ మదీనా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనంతగిరి మండల అధ్యక్షులు..శెట్టి ఆనందరావు అనంతగిరి మండల పరిధిలోని పలు గ్రామ పంచాయతీల సర్పంచ్ లు.సింహాద్రి . అప్పారావు చిరంజీవి సీతయ్య అరుకు వ్యవసాయ మార్కెట్ యార్డు డైరెక్టర్..కొర్రా సూర్యనారాయ గుమ్మకోట పంచాయతీ ఎంపీటీసీ సభ్యుడు.. కెలాయి తవిటినాయుడు,ట్రైబల్ వెల్ఫేర్ శాఖ వారు గ్రామస్థులు మహిళలు యువకులు తదితరులు అనేక మంది పెద్ద ఎత్తున హాజరయ్యారు.



భారత ప్రభుత్వం.. మినిస్టరీ ఆఫ్ టెక్స్ టైల్స్ వారి ఆధ్వర్యంలో బుధవారం హ్యాండ్లూమ్ డైరెక్టర్ డా.బి.పి.ఎస్. కళ్యాణి పర్యవేక్షణలో విశాఖ పద్మశాలి భవనంలో జరిగిన జాతీయ హేండ్లూమ్ ఎగ్జిబిషన్ లో ద్రోణంరాజు శ్రీవత్సవ్ ముఖ్య అతిథిగా పాల్గొని సందర్శించారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి భవన ప్రెసిడెంట్ సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యసాధనతో ఉన్నత శిఖరాలకు ప్రశాంతి విద్యాసంస్థల చైర్మన్ ధర్మిరెడ్డి ప్రసాద్



**అచ్యుతాపురం (విజయభాను న్యూస్) :** లక్ష్యసాధనతో చదువులో రాణిస్తే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని ప్రశాంతి విద్యాసంస్థల చైర్మన్ ధర్మిరెడ్డి ప్రసాద్ అన్నారు . గురువారం స్థానిక ప్రశాంతి విద్యాసంస్థలో సీనియర్ విద్యార్థిని విద్యార్థులకు వీడ్కోలు సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రశాంతి విద్యాసంస్థల చైర్మన్ దర్మిరెడ్డి ప్రసాద్ పాల్గొన్నారు . ఈ సందర్బంగా ఆయన విద్యార్థులని ఉద్దేశించి మాట్లాడుతూ డెడికేషన్, డిటర్మినేషన్, డిసిప్లేన్ (3డి) ఉంటే అనుకున్నది సాదించవచ్చునన్నారు.

అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

ఈ కార్యక్రమం లో పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ శ్రీనివాస రావ్, ఐటిఐ ప్రిన్సిపాల్ వెంకటరావ్, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ అప్పల నాయుడులు పాల్గొన్నారు.

# వార్డులలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి



గాజువాక : (విజయభాను న్యూస్ ): జీవీఎంసీ 87వ వార్డు పరిధిలో గల కణితి అప్పికొండ కాలనీ లో సుమారు రూ.12 లక్షల తో డ్రైనేజీ కల్వర్ట్, ఈ సేవ గ్రౌండు లో ఓపెన్ జిమ్ సుమారు ఐదు లక్షలతో నిర్మాణంనకు ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి శంకుస్థాపన చేసారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గొలగాని వెంకట హరి కుమారి, జీవీఎంసీ జోనల్-6 కమషనర్ డీ శ్రీదర్ పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అభివృద్ధికి ప్రాధాన్యత నిస్తూ కార్యక్రమాలు చేపడుతున్నామని త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని స్వచ్ఛ సర్వేక్షన్ లో ప్రజలు భాగస్వామ్యం కావాలని తెలిపారు. విశాఖ పరిపాలన రాజధానిగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగడ వేణు బాబు, ఎన్నేటి రమణ, ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు , బోండా గోవింద్ రాజులు, ప్రగడ రాము, మార్పు శేష్, ప్రగడ శ్రీనివాసు, ఎస్ పాపారావు, మార్పు గోవింద్, ఎస్ ఈశ్వర్ రావు, డీ ఆప్పడు, కరణం లక్ష్మి , కనక తదితరులు పాల్గొన్నారు.

## సింహగిరి పై ఉగాది సంబరాలు స్వామి వారి పెళ్లి రాట ఉడుపు ఉత్సవం



సింహాచలం(విజయభాను న్యూస్) : శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో ఉగాది పురస్క రించుకొని 2 వ తేదీ శనివారం స్వామి వారి ఆలయంలో స్వామి వారికి విశేష అర్చన ఉగాది పచ్చడి నివేదన మరియు మంగళా శాసనము లు జరపనున్నారు. సాయంత్రం 4 గం లకు ప్రధాన పురోహితులచే స్వామి వారి ఆస్థాన మంటపంలో పంచాంగ పఠనం జరగనున్నది అనంతరం స్వామి వారి వార్షిక కల్యాణోత్సవం మొదటి గట్టం స్వామి వారి పెళ్లి పందిరి రాట.

ఉడుపు ఉత్సవం మరియు పండితులకు సత్కారములు దాత లకు విశిష్ట సేవా పురస్కారాలు అందజేయ బడును. అనంతరం స్వామి వారి తిరువీధి ఉత్సవం జరపబడును అని అధికారులు తెలియజేశారు.

## ఐహెచ్అర్ఏ రాష్ట్ర కార్యదర్శికి అభినందనలు వెల్లువ ఎమ్మెల్యే అధీప్ చేతులు మీదుగా అశాజ్యోతికి ఘన సత్కారం



పరవాడ:(విజయభాను న్యూస్) ఇటీవలే ఇంటర్ నేషనల్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఇండియా రాష్ట్ర కార్యదర్శిగా చిట్టిమోజు అశాజ్యోతిని నియమించిన సంగతీ అందరికీ తెలిసిందే... ఈమేరకు గురువారం అమె స్థానిక శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ నుమర్యాద పూర్వకంగా కలిసారు. అనంతరము అశాజ్యోతిని దుశాలువాతో ఘనంగా సత్కరించారు. రానున్న రోజుల్లో మరిన్నీ ఉన్నత పదవులు పొందాలానీ అకాక్షించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎమ్ ఎస్ ఎమ్ ఇ డైరక్టర్ శీలం నదియా ,వైసిపి యువ నాయకులు సుందరపు శ్రీనువాసురావు తథితర్లు పాల్గోన్నారు.

## సీపీఎస్ రద్దు చేయాలని పోరు గర్జన పోస్టర్ ఆవిష్కరణ



అచ్యుతాపురం ( విజయభాను న్యూస్ ) : సీపీఎస్ రద్దు చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ వత్సవాయి శ్రీలక్ష్మి డిమాండ్ చేశారు. ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ( యుటిఎఫ్ ) అచ్యుతాపురం మండల శాఖ ప్రధాన కార్యదర్శి సబ్బారపు నూకరాజు అధ్వర్యంలో గురువారం సాయంత్రం స్థానిక మండల విద్యా శాఖ అధికారి కార్యాలయం ఎదుట యుటిఎఫ్ చేయాలని కోరుతూ పోరు గర్జన పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సంధర్భంగా రాష్ట్ర కౌన్సిలర్ వత్సవాయి శ్రీలక్ష్మి మాట్లాడుతూ యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు అధ్వర్యంలో సీపీఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం తిరుపతి లో జరిగే నిరసన కార్యక్రమంలో మండల ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

# కోలాహలాంగా నూకాలమ్మ తోలేళ్ళ సంబరం



భీమునిపట్నం : స్థానిక గ్రామ దేవత నూకాలమ్మ తల్లి ఉత్సవాల్లో భాగంగా బుధవారం అర్ధరాత్రి అమ్మవారి తోలేళ్ళ సంబరం అత్యంత కోలాహలాంగా నిర్వహించారు. దేవదాయ, ధర్మాదాయ శాఖ,ఉత్సవకమిటీ, ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో ముందుగా అమ్మవారి , గరగను భీమిలి పురావీధులగుండా ఊరేగించారు. దీనిలో భాగం గా పలు బండ్ల వేషాలు, నేల వేషాలు, పులివేషాలు, నృత్యాలు, సాముగారడీలు వంటివి ముందుకు సాగుతు భీమిలి లో గంటస్థంభం, పెద్దబజారు, చిన్న బజారు, అప్పికొండ వీధి, జూనియర్ కళాశాల రోడ్, గొల్లవీధి మీదగా తిరిగి గంటస్థంభం కు చేరుకొన్నాయి. అనంతరం జన సందోహం నడుమ బాణ సంచా కాల్పులు మిరుమిట్లు గొలిపే కాంతులీనుతు అత్యంత శోభ నడుమ గురువారం తెల్లవారు ఝాము వరకు కొనసాగింది. కార్యక్రమ లో దేవాలయ పూజారులు చౌదరి సత్యరాజు, నూక వెంకటేష్ పాత్రుడు, దేవాలయ కార్యనిర్వాహణాధికారి కీర్తి శ్రీనివాసరావు, ధర్మకర్తలమండలి అధ్యక్షులు వాసుపల్లి కొండబాబు, సభ్యులు పిన్నింటి ఎర్రయ్య రెడ్డి, కృష్ణ ఉత్సవకమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఎం లక్ష్మణరావు, కె అప్పలనాయుడు, కమిటీ సభ్యులు ఎ నర్సింగ్ రావు, కె.ముత్యాల రావు , వాసుపల్లి. ఎల్లాజీ రావు (రంగ ),ఆర్ నరసింగ్ రావు, పి యోగి, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం

భీమునిపట్నం : భీమిలి మండలం టి నగరపాలెం గ్రామ పంచాయితీ ఆవరణలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గురువారం ఉచిత వైద్యశిబిరం ఏర్పాటైనది. మండలం లో చిప్పాడ వద్ద గల దివీస్ ఔషధ కర్మాగారం సౌజన్యం తో నిర్వహించిన శిబిరం లో పాల్గొన్న తాళ్లవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఏ మల్లికార్జునరావు 2 ప్రాథమిక పాఠశాలలకు చెందిన 90 మంది విద్యార్థులకు,12 అంగన్వాడీ కేంద్రాల కు చెందిన చిన్నారులకు వివిధ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణి చేసారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ పి ఛాయా గౌతమి, ఎంపీటీసీ పల్లా నీలిమ,ఆసుపత్రి సిబ్బంది, ఏ ఎన్ ఎం లు, దివీస్ సామాజిక బాధ్యత అధికారి ఈ ఎస్ నాగరాజు, నరసింహారావు, బాలకృష్ణ, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# పాడేరు గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థులకు కరువైన రక్షణ

- ఐటీడీఏ ఆమడ దూరంలో ఉన్న పట్టించుకోని అధికారులు
- అధికారులు వెంటనే స్పందించి ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలి
- ఏబీవీపీ గిరిజన విద్యార్థుల విభాగం రాష్ట్ర కన్వీనర్ అంగనైని ఆనంద్ డిమాండ్



పాడేరు:(విజయభాను)స్థానిక గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థులకు రక్షణ కరువైందని ఏబీవీపీ గిరిజన విద్యార్థుల విభాగం రాష్ట్ర కన్వీనర్ అంగనైని ఆనంద్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానిక ఐటీడీఏ కు ఆమడ దూరంలో ఉన్న గిరిజన గురుకుల పాఠశాల, కళాశాల ప్రహరీ గోడ కూలిపోయి సంవత్సరం అవుతున్న, పత్రిక, మీడియా చానల్ ద్వారా అనేక మార్లు అధికారులకు తెలియజేసి నప్పటికి ఇప్పటి వరకు స్పందించ కపోవడం దారుణ మన్నారు.

డివిజన్ కేంద్రంలో ఉన్న ఈ పాఠశాల కళాశాలలోనే సమస్యలు ఉంటే ఇతర మండల కేంద్రాల, సుదూర ప్రాంతాలలో ఉన్నటువంటి పాఠశాల లో కళాశాలలో అక్కడ పరిస్థితులు ఎంత దారుణంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చని అన్నారు. దీనిపై ప్రభుత్వం, ఉన్నత అధికారులు వెంటనే స్పందించి గురుకుల పాఠశాల లో ప్రహరీ గోడ నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు.

## అమ్మవారిని దర్శించుకొన్న భక్తులు... పలు సేవా కార్యక్రమాలు



భీమునిపట్నం: భీమిలి గ్రామ దేవత నూకాలమ్మ నాలుగు రోజుల ఉత్సవాల్లో భాగంగా గురువారం అమ్మవారి దివ్య దర్శనాలు ప్రారంభమయ్యాయి. తెల్లవారు ఝామున 3 గంటలకే వివిధ ప్రాంతాలనుండి వచ్చిన భక్తులు అమ్మవారి దర్శనం నిమిత్తం క్యూ లైన్ లలో బారులు తీరారు. ఈ సందర్భం గా దేవాలయ కార్యనిర్వాహణాధికారి కీర్తి శ్రీనివాసరావు భక్తులకు పలు సూచనలు చేస్తూ వారికి ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు చేపట్టారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ తొలిరోజు గురువారం దర్శనాలకన్నా అమావాస్య ఘడియలతో కూడిన శుక్రవారం, అలాగే ఉగాది దినం శనివారం భక్తుల తాకిడి అధికం గా ఉంటుందని ఆయన అన్నారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామని ఆయన అన్నారు.

అలాగే పలు సేవా కార్యక్రమాలు నిర్వ హించారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో దర్శనం కు వచ్చే భక్తులు, చిన్నారులకు దేవాలయ కార్యనిర్వా హణాధికారి కీర్తి శ్రీనివాసరావు మంచినీరు, బిస్కెట్లు, పాలు, ప్రసాదాలు అందజేశారు. అలాగే అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో: ట్రస్ట్ ప్రతినిధులు కదిరి జగన్ భక్తులకు పులిహోర ను ప్రసాదం గా అందజేశారు.జోనల్ కార్యాలయం ఆధ్వర్యంలో జీవీఎంసీ భీమిలి జోనల్ కార్యాలయం సిబ్బంది అమ్మవారి దేవాలయ ప్రాంగణం, బీచ్ రోడ్, పెదబజారు తదితర ప్రాంతాలనుండి భక్తులకు బిస్లరి బాటిళ్లను అందజేశారు. సంగివలస ఎన్ ఆర్ ఐ హాస్పటల్ ఆధ్వర్యంలో పులిహోర పంపిణీ చేశారు.అలాగే భీమిలి పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో: స్థానిక పూర్వ విద్యార్థుల సంఘం (1966-67) ఆధ్వర్యంలో భక్తులకు ఉచితం గా బిస్లరి బాటిళ్లను అందజేశారు. దీనిలో సంఘం ప్రతినిధులు, న్యాయవాది ఎం వి పార్వతీశం, బొండా బద్రి, పి రాము తదితరులు పాల్గొన్నారు.

# 2వ తేదీన విశాఖ శ్రీ శారదాపీఠంలో ఉగాది ఆస్థానం

- శ్రీ శారదాపీఠం ప్రత్యేకంగా ముద్రించిన గంటల పంచాంగాన్ని ఆవిష్కరణ
- తెలుగు రాష్ట్రాలు,దేశపు స్థితిగతులపై పీఠాధిపతులు వివరణాత్మకంగా అనుగ్రహ భాషణం
- పీఠాధిపతులు ఉగాది పచ్చడిని స్వీకరించి, భక్తులకు అందిస్తారు




పెందుర్తి (విజయభాను న్యూస్) : విశాఖ శ్రీ శారదాపీఠంలో శుభకృత్ నామ సంవత్సర ఉగాది వేడుకల నిర్వహణకు ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. 2వ తేదీ శనివారం ఉదయం ఉగాది ఉత్సవాలను శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహా స్వామి వారు, శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వాముల సమక్షంలో ఉగాది ఆస్థానం నిర్వహిస్తారు. విశాఖ శ్రీ శారదాపీఠం ప్రత్యేకంగా ముద్రించిన గంటల పంచాంగాన్ని మహాస్వామి వారి చేతుల మీదుగా ఆవిష్కరిస్తారు. శుభకృత్ నామ సంవత్సరంలో తెలుగు రాష్ట్రాలతో పాటు భారతదేశపు స్థితిగతులపై పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహా స్వామి వారు వివరణాత్మకంగా అనుగ్రహ భాషణం చేస్తారు. తెలుగునాట ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ పీఠం నిర్వహణలోనే జగద్గురు శంకరాచార్య వేద పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు వేదపఠనం సాగిస్తారు. ఉగాది సందర్భంగా సూర్యోదయ వేళ విశేష అర్చనలతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. పీఠాధిపతులు స్వయంగా శ్రీ రాజశ్యామల అమ్మవారి ఆరాధన చేపడతారు. పీఠాధిపతులు ఉగాది పచ్చడిని స్వీకరించి, భక్తులకు అందిస్తారు.

# సెంటెన్స్ స్కూల్ వద్ద ఆందోళన చేపట్టిన విద్యార్థుల తల్లిదండ్రులు...



కంచరపాలెం (విజయభాను న్యూస్) : విశాఖ బాజీ జంక్షన్ కూడలి సెంటెన్స్ స్కూల్ వద్ద విద్యార్థుల తల్లిదండ్రులు గురువారం ఉదయం ఆందోళన చేపట్టారు. దీంతో సెంటెన్స్ స్కూల్ వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఈ మేరకు సెంటెన్స్ స్కూల్ చదువుతున్న విద్యార్థులు కొంతమంది ఫీజు చెల్లించకపోవడంతో స్కూల్ యాజమాన్యం విద్యార్థులకు సంబంధించి పరీక్షలకు అనుమతించలేదు. దీంతో స్కూల్ వద్దకు చేరుకున్న విద్యార్థులు తల్లిదండ్రులు ఫీజు చెల్లించేందుకు క్యూ కట్టారు. ఇంతలో ఫీజు చెల్లించి రసీదు చూపించిన వారికే పరీక్షలకు అనుమతిస్తామని స్కూల్ యాజమాన్యం ప్రకటించడంతో విద్యార్థులు తల్లిదండ్రులు స్కూల్ ఆవరణలో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. తాము ఫీజు చెల్లించేందుకు వచ్చామని పీజీ చెల్లిస్తున్న తరుణంలో తమ పిల్లలను పరీక్షలకు ఎందుకు అనుమతించడం లేదంటూ స్కూల్ యాజమాన్యాన్ని నిలదీశారు. ఈ పరిణామంతో కంగుతిన్న స్కూల్ యాజమాన్యం కొంతమంది పిల్లలను అప్పటికప్పుడు పరీక్ష కేంద్రాలకు అనుమతించారు.

ఇదిలా ఉండగా విషయం తెలుసుకున్న డిప్యూటీ డీఈవో ప్రేమ్ కుమార్ స్కూల్ వద్దకు చేరుకొని పరిస్థితి సమీక్షించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి వారిని సముదాయించారు. అలాగే విద్యార్థులు ఫీజులు చెల్లించలేని పక్షంలో వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని లేనిపక్షంలో శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి తప్ప విద్యార్థులను పరీక్షలకు అనుమతించకపోవడం సరైనది కాదని స్కూల్ యాజమాన్యానికి మందలించారు. ఇటువంటి ఘటనలు పునరావతం కాకుండా చూడాలని లేనిపక్షంలో స్కూల్ పై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ స్థల పరిశీలన

- స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు కృషి అభినందనీయం
- తూర్పుగోదావరి జిల్లా పర్యటనలో క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ జాన్ వెస్లీ



జగ్గంపేట/తూర్పుగోదావరి జిల్లా(విజయభాను న్యూస్) : జగ్గంపేట నియోజకవర్గంలో క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం 1ఎకరం స్థలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు . అలాగే స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు కృషి ఫలించిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ బొల్లవరపు జాన్ వెస్లీ అభినందిం చారు. స్థానిక ఏమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్ని వర్గాలు వారిని సమన్వయ పరచి స్థలం కేటాయింపు కు కృషి అభినందిన విషయం అని అన్నారు. జాన్ వెస్లీ స్థల పరిశీలన చేసినారు ఈ కార్యక్రమంలో జగ్గంపేట కో ఆప్షన్స్ మెంబెర్ జాన్ వెస్లీ , జగ్గంపేట మండల ఫెలోషిప్ గౌరవ అధ్యక్షులు కె. సువార్త పాల్, విజయరాజు, మరియు వైస్సార్సీపీ సభ్యులు, పాస్టర్స్ పాల్గొన్నారు.



# విశాఖ శారదాపీఠాన్ని సందర్శించిన పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ సుంకర



పెందుర్తి (విజయభాను న్యూస్) : పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ సుంకర వెంకట ఆదినారాయణరావు గురువారం విశాఖ శ్రీ శారదాపీఠాన్ని సందర్శించారు. పీఠ ప్రాంగణం లోని దేవతామూర్తుల ఆలయాలను సందర్శించారు. రాజశ్యామల అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పీఠాధి పతులు స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి, స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వాముల ఆశీస్సులు అందుకున్నారు. విశాఖకు చెందిన డాక్టర్ ఆదినారాయణరావు ఇటీవలే రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డును అందుకున్నారు. అవార్డు స్వీకరించిన అనంతరం తిరిగి విశాఖకు వచ్చిన ఆయన పీఠాన్ని సందర్శించారు.

ఈ సందర్భంగా వైద్యరంగానికి ఆదినారాయణరావు చేసిన సేవలను పీఠాధిపతులు కొనియాడారు. రాజశ్యామల అమ్మవారి అనుగ్రహం ఆయనపై పరిపూర్ణంగా ఉండాలని ఆకాంక్షించారు.



# చదువు కంటే అనుభవానికే ఎక్కువ శక్తి

- అనుభవాలను అందరికీ పంచండి.. మీరు మళ్లీ రావాలని కోరుకుంటున్నా
- త్వరలో పదవీ విరమణ పొందనున్న 72 మంది రాజ్యసభ సభ్యులు



దిల్లీ: కొన్నిసార్లు చదువు కంటే అనుభవానికే ఎక్కువ శక్తి ఉంటుంది' అని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. రాజ్యసభ సభ నుంచి విరమణ పొందుతోన్న 72 మంది ఎంపీలను ఉద్దేశించి గురువారం ఈ వ్యాఖ్యలు చేశారు. 'మన రాజ్యసభ సభ్యులకు అపారమైన అనుభవం ఉంది. 'మీ అనుభవాలను దేశం నలుమూలలకు తీసుకువెళ్ళి యువతరానికి మార్గదర్శకంగా నిలవాని పి.యం. మోదీ సూచించారు. మనం ఈ పార్లమెంట్‌లోనే ఎక్కువ సమయం గడుపుతాం.

ఈ సభ మన ఎదుగుదలకు ఎంతగానో తోడ్పడింది. స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏళ్లలో ఎందరో మహానుభావులు తమ విజ్ఞానాన్ని మనకు పంచిపెట్టారు. ఇప్పుడు అది మన బాధ్యత. ఒక సభ్యుడిగా పొందిన అనుభవాన్ని.. దేశం నలుదిశలా వ్యాప్తి చేయండి' అని సూచించారు. పదవీ కాలం ముగిసి వెళ్లిపోతున్న సభ్యులు మళ్లీ రావాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. తర్వాత వారితో కలిసి ఫొటోలు దిగారు. రాజ్యసభ శాశ్వత సభ. లోక్‌సభలా ఇది రద్దు కాదు.

అయితే సభలో ఆరేళ్ల పదవీకాలం పూర్తి చేసుకున్న సభ్యులు ప్రతి రెండు సంవత్సరాలకొకసారి బయటకు వెళ్తుంటారు. ప్రస్తుతం జులై వరకు ఈ విరమణలు కొనసాగనున్నాయి. ఏప్రిల్‌లో ఆనంద్ శర్మ, ఏకే ఆంటోనీ, సుబ్రహ్మణ్య స్వామి, మేరీకోమ్, స్వపన్ దాస్ గుప్తా వెళ్లిపోనున్నారు.

జూన్‌లో నిర్మలా సీతారామన్, సురేశ్ ప్రభు, ఎంజే అక్బర్, జైరామ్ రమేశ్, వివేక్ టంకా, విజయ్ సాయి రెడ్డి పదవీ కాలం ముగియనుంది. ఇక జులైలో పియూష్ గోయల్, ముక్తార్ అబ్బాస్ నక్వీ, పి చిదంబరం, అంబికా సోని, కపిల్ సిబల్, సంజయ్ రౌత్, ప్రఫుల్ పటేల్ తదితర నేతలు విమరణ చేస్తున్నారు.

# కోవిడ్ సమయంలో గీతం ఎన్ఎస్ఎస్ సేవలు అభినందనీయం

సాగర్‌నగర్ : (విజయభాను న్యూస్) : కోవిడ్-19 సమయంలోను గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) వలంటీర్లు, ప్రోగ్రామ్ ఆఫీసర్లు అందించిన సేవలు అభినందనీయమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్ఎస్ఎస్ అదికారులు గీతంపై ప్రశంసలు కురిపించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో గురువారంజరిగిన ఎన్ఎస్ఎస్ వార్షిక సమావేశంంలో ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా శాఖ ఎన్ఎస్ఎస్ రాష్ట్ర అధికారి డాక్టర్ పి.అశోక్‌రెడ్డి, రాష్ట్ర ఎన్ఎస్ఎస్ ట్రైనింగ్ అధికారి డాక్టర్ పి.రామచంద్రరావు తదితరులు గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, అకడమిక్ ప్రో-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జయశంకర్ వారియర్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, గీతం ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎ.శ్రీనివాస్ తదితరులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ రాష్ట్ర అధికారి డాక్టర్ పి.అశోక్‌రెడ్డి, మాట్లాడుతూ రాష్ట్రంలో రెండు వేలకు పైగా వివిధ విద్యా సంస్థలలో ఎన్ఎస్ఎస్ యూనిట్‌ల ద్వారా రెండు లక్షల మందికి పైగా వలంటీర్లు వివిధ సేవా కార్యక్రమాలలో పాల్గొంటున్నారని తెలిపారు.

విద్యార్థులను ఎన్ఎస్ఎస్ ద్వారా సమాజ సేవకు ప్రొత్సహించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు మార్గదర్శకాలు జారీ చేస్తున్నాయని వెల్లడించారు. అదనపు నిధులను అందించడానికి ప్రభుత్వాలు సిద్దంగా ఉన్నాయని తెలిపారు. గీతం ఎన్ఎస్ఎస్ విభాగం పాఠశాలలను దత్తత స్వీకరించి చేస్తున్న కార్యక్రమాలను ఆయన ప్రశంసించారు.



గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ మాట్లాడుతూ సమాజ సేవలో యువతను భాగస్వామ్యం చేయడంలో ఎన్ఎస్-ఎస్ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. నిర్థిష్టమైన ప్రణాళికతో ఎన్ఎస్-ఎస్ అధికారులు కార్యక్రమాలు రూపొందించాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ ద్వారా విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం, సమాజం పట్ల భాద్యత, వివిద సమస్యలు పట్ల అవగాహన పెంచుతుందన్నారు. గీతం ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎ.శ్రీనివాస్ మాట్లాడుతూ గీతం ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్, ఫార్మశీ, నర్సింగ్, లా, ఆర్కిటెక్చర్, సైన్స్, వైద్య విద్య అభ్యసిస్తున్న వెయ్యి మందికి పైగా విద్యార్థులు వలంటీర్లుగా నమోదయ్యారని వారి ద్వారా గడిచిన ఏడాదిలో గీతం ఎన్ఎస్ఎస్ ద్వారా 21 కార్యక్రమాలు నిర్వహించామన్నారు. కొత్త విద్యా సంవత్సరంలో ఎన్ఎస్ఎస్‌ను మరింతగా ముందుకు తీసుకువెళతామన్నారు.

# ప్రముఖ పర్యావరణవేత్త బొలిశెట్టి సత్యనారాయణకి జాతీయ అవార్డు



విశాఖపట్నం (విజయభాను న్యూస్): ప్రతిష్టాత్మక జల్ ప్రహారీ 2022 జాతీయ అవార్డును ప్రముఖ పర్యావరణవేత్త బొలిశెట్టి సత్యనారాయణ దక్కించుకున్నారు. ఎన్నోయేళ్ళగా పర్యావరణ పరిరక్షణకోసం నదులు సంరక్షణ కోసం ఆయన కృషి ఫలితంగా ఈ అవార్డు దక్కించుకున్నారు. ఈ జాతీయ అవార్డులను కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ మరియు సర్కారైటల్.కామ్ ఆధ్వర్యంలో ప్రధానం చేయడం జరిగింది. దేశంలో గల అన్ని రాష్ట్రాల నుండి నీటి సంరక్షణ కోసం పాటుపడే వారికి ఈ అవార్డును ఎంపిక చేశారు. మన రాష్ట్రం నుండి బొలిశెట్టి సత్యనారాయణ ఒక్కరు మాత్రమే ఈ అవార్డుకు ఎంపిక అయ్యారు. ఢిల్లీలో కాన్విస్టూషన్ క్లబ్ ఆఫ్ ఇండియాలో జరిగిన ఈ అవార్డు కార్యక్రమము వాటర్మేన్ ఆఫ్ ఇండియా రాజేంద్రసింగ్ చేతుల మీదుగా బొలిశెట్టి సత్యనారాయణ ఈ అవార్డు స్వీకరించారు. ఈ సందర్భంగా డా రాజేంధ్రసింగ్ మాట్లాడుతూ బొలిశెట్టి సత్యనారాయణ దశాబ్దకాలంగా నీటి సంరక్షణకు, నదుల పరిరక్షణకు ఎంతగానో కృషి చేశారని, విశాఖపట్నంలో గల ముడసర్లోవ జలాశయం పునర్జీవనం ఆయన కృషే కారణమని కొనియాడారు. కృష్ణానది పరిరక్షణ ఆయన ఆధ్వర్యంలో విజయవంతం జరిగిందని ప్రశంసించారు. బొలిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ దేశంలో ప్రతిపౌరుడు నీటి సంరక్షణకోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రజలశక్తి మంత్రివర్యులు గజేంద్రసింగ్ షేకావత్ హాజరు కాకపోవడం వలన ఆయన సందేశాన్ని పంపించారు. ఈ కార్యక్రమంలో సర్కారైటల్ .కమ్ .ఇ.ఓ. అమేయ సత్యేయ మరియు వాటర్మెన్ ఇండియా రాజేంద్రసింగ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వల్లే నేను రాజ్యసభకు రాగలిగాను

- చార్టెడ్ అకౌంటెంట్ స్థాయి నుండి రాజ్యసభకు రావడం అదృష్టంగా భావిస్తున్నాను
- తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు
- రాజ్యసభలో వీడ్కోలు సమావేశంలో విజయసాయి రెడ్డి



న్యూఢిల్లీ(విజయభాను న్యూస్) : కాంగ్రెస్ పార్టీ ఆనాడు మా మీద తప్పుడు కేసులు బనాయించడం వల్లనే నేను రాజ్యసభకు రాగలిగానని వైస్సార్సీపీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి ఛలోక్తి విసిరారు. ఆయనతోపాటు రానున్న రెండు నెలల్లో పదవీ విరమణ చేస్తున్న 72 మంది రాజ్యసభ సభ్యులకు వీడ్కోలు పలికేందుకు గురువారం రాజ్యసభలో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. తనను రాజ్యసభకు ఎంపిక చేసి పంపించినందుకు ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. రాజ్యసభ చైర్మన్‌గా క్రమశిక్షణ, విలువలను, సభా మర్యాదను కాపాడేందుకు కృషి చేస్తున్న మీ నాయకత్వంలో ఈ సభలో సభ్యుడిగా కొనసాగడం అదృష్టంగా భావిస్తున్నట్లు ఆయన ఎం.వెంకయ్యనాయుడని ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

చెన్నైలో చార్టర్డ్ అకౌంటెంట్‌గా పని చేస్తున్న తాను రాజ్యసభ సభ్యుడి స్థాయికి రావడం అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. సభా కార్యక్రమాలలో తనకు సలహాలు, సూచనలు ఇచ్చిన కాంగ్రెస్ సభ్యులు జైరాం రమేష్‌కు తన గుండెల్లో ప్రత్యేక స్థానం ఉందని అన్నారు. అలాగే రాజ్యసభకు ఎన్నికైన సమయంలో తనకు మార్గదర్శనం చేసిన అకాలీదళ్ సభ్యులు నరేష్ గుజ్రాల్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌ను ప్రశంసలతో ముంచెత్తారు. ఆమె పనితీరును అభినందిస్తూ తాను అనేక పర్యాయాలు రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై నిర్మల సీతారామన్‌తో సమావేశమయ్యానని ప్రతి అంశాన్ని ఆమె చాలా శ్రద్ధగా ఆలకిస్తూ వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో ప్రయత్నాలు చేసే వారని అభినందించారు. టూరిజం, ట్రాన్స్‌పోర్ట్ స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా విశేష ప్రతిభ చూపిన టీజీ వెంకటేష్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీలన్నింటిలోకి పని తీరులో ఎప్పుడూ ముందంజలో ఉండే టీజీ వెంకటేష్ కమిటీని అధిగమించడానికి కామర్స్ కమిటీ చైర్మన్‌గా తాను తాపత్రయపడుతుండే వాడినని అన్నారు. ఈ సందర్భంగా రిటైర్ అవుతున్న సహచర సభ్యులందరికీ ఆయన హృదయపూర్వక వీడ్కోలు, అభినందనలు చెప్పారు.

# ఏపీలో నిరుద్యోగులకు గుడ్‌న్యూస్..

అమరావతి: గ్రూప్ 1,2 పోస్టుల భర్తీకి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. 292 పోస్టుల భర్తీ కోసం ఏపీపీఎస్సీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 110 గ్రూప్-1.. 182 గ్రూప్-2 మొత్తం 292 ఉద్యోగాల భర్తీకి అనుమతిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

రాష్ట్రంలో గ్రూప్-1, 2 పోస్టులకు సంబంధించి జాబ్ క్యాలెండర్‌లో ప్రకటించిన పోస్టుల కంటే ఎక్కువ పోస్టుల భర్తీకి ఆమోదం లభించింది. ముఖ్యమంత్రి నిర్ణయంతో రాష్ట్రంలో ఈ పోస్టులు బాగా పెరిగాయి. గతంలో ఈ కేటగిరీల కింద కేవలం 36 పోస్టులు మాత్రమే పేర్కొనగా ఇప్పుడు వాటి సంఖ్య భారీగా పెరిగింది. దీంతో గ్రూప్-1లో 110, గ్రూప్-2లో 182 పోస్టులు.. మొత్తం కలిపి 292 పోస్టులు వచ్చాయి. అలాగే, గ్రూప్%--%1లో డిప్యూటీ కలెక్టర్లు, ఆర్టీఓ, సీటీఓ, డీఎస్పీ, డీఎఫ్ఓ, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓ వంటి పోస్టులు ఉండగా, గ్రూప్%--%2లో డిప్యూటీ తహసీల్దార్లు, సబ్ రిజిస్ట్రార్‌లు, ట్రెజరీ పోస్టులు ఉన్నాయి.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com